18వ వసంతంలోకి

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

ఆదివారం | 15 డిసెంబర్ 2024 | పేజీలు 14

కలుగులో దాక్కున్న ఎలుకలు బయటకొచ్చి

# కీస్ కీస్ మంటున్నాయి

## వైసీపీ రైతు పోరుబాటుపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఫైర్...

**గత ఐదేళ్లలో ఎవరైనా రైతుల కష్టాల మీద స్పందించారా..**

**వ్యవసాయాన్ని, సాగునీటి రంగాన్ని నాశనం చేశారు..**

**ఆరు నెలల తర్వాత నిద్ర మేల్కొని డ్రామాలు వేస్తున్నారు..**

రామగిరి మేజర్ న్యూస్:

ఆరు నెలల పాటు కలుగులో దాక్కున్న ఎలుకలన్నీ ఇప్పుడు బయటకొచ్చి కీస్ కీస్ మంటున్నాయంటూ



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ చేపట్టిన రైతు పోరుబాటపై ఆమె తీవ్రంగా స్పందించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో కన్వీనర్

మిగతా 02 ▸▸

## విద్యార్థుల సమస్యలకు చెక్ పెట్టిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

**ఏళ్ల తరబడి మరుగుదొడ్లు, బాత్రూం సమస్యలతో విద్యార్థులు సతమతం**

**లేపాక్షి ఎంజెపి పాఠశాలకు పూర్వవైభవం**

**రూ.40 లక్షలతో మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.**



## ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి హాస్టల్లో నెలకొన్న సమస్యలు

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇటీవల నియోజకవర్గంలో పర్యటన చేసిన సందర్భంగా పాఠశాల యాజమాన్యం అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

హిందూపురం మేజర్ న్యూస్

తండ్రి బాటలో తనయుడు..

# బాలయ్య సేవలు అమోఘం!



కొన్నేళ్లుగా గురుకుల హాస్టల్లో ఉన్న విద్యార్థుల సమస్యలు కోకొల్లలు. లేపాక్షి లో ఉన్న గురుకుల పాఠశాలలో చాలా సంవత్స రాలుగా విద్యార్థులు మౌలిక వసతులు లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ.40 లక్షలు సొంత నిధులను వెచ్చించి విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపారు. 1995 సంవత్సరంలో ఉమ్మడి అనంతపు రం జిల్లా లేపాక్షి మండల కేంద్రంలో (ఎం జె పి) మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శంకుస్థా పన చేశారు. ప్రస్తుతం ఎంజె పి పాఠశాలలో ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 1000 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. హాస్టల్లో ఉన్న ఈ విద్యార్థులకు మౌలిక వసతులు సక్రమంగా లేక విద్యార్థుల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.

04

యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా...

# కూటమి ప్రభుత్వం శ్రమిస్తోంది



**రాష్ట్ర ఆర్థిక శాఖ, ప్రణాళిక, వాణిజ్య పనులు, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్**

**ఉద్యోగ అవకాశం కోల్పోయి యువత కుంగిపోవద్దు**

**కసి, పట్టుదలతో తిరిగి ప్రయత్నిస్తేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరువవుతారు**

**మెగా జాబ్ మేళాకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన నిరుద్యోగ యువతి, యువకులు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతీ, యువకులు ఒకటి, రెండు దఫాలు ఉద్యోగ అవకాశం కోల్పోయినంత మాత్రాన ఎవరు కుంగిపోయి, నిరాశ నిస్పృహలకు గురికా కూడదని, తమలో కసితో పాటు పట్టుదలను పెంచుకొని తిరిగి తమ ప్రయత్నాలను కొనసాగించాలని, ఆ ప్రయత్నాలే మిమ్మల్ని ఉన్నత స్థానానికి చేర్చి తమ భవిష్యత్తును తీర్చిది ద్దుతాయని రాష్ట్ర ఆర్థిక శాఖ, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

03



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం అత్యంత వైభవంగా మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదే శాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే స్వామి వారి మూల మూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచా మృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవమూ ర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు.

మిగతా 02 ▸▸

# కదిలిన యంత్రాంగం



సూర్య కథనానికి స్పందన

**ప్రభుత్వ మెడిసిన్ నేల పాలు వ్యవహారం పై కలెక్టర్ సీరియస్**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, తహసిల్దార్ ఇతర యంత్రాంగం**

**నిర్లక్ష్య వైఖరి పై తీవ్ర అసంతృప్తి**

04



సాగునీటి సంఘాల ఎన్నికలపై

# నాయకుల్లో విముఖత

**చప్పగా సాగుతున్న ఎన్నికల ప్రక్రియ**

**ఎన్నికల సందడి లేకుండా వ్యవహారం**

**దూరంగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు**

**సాగునీటి సంఘాలకు అనేక కష్టాలు**

**కనీస సిబ్బంది లేకపోవడంతో విముఖత**

అనంతపురం మేజర్ న్యూస్

సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ఎలాంటి సందడి లేకుండా సాగుతోంది. సాధారణంగా గడిచిన ఆరు నెలల క్రితం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఎన్నికల సందడి ఒక ఊపు ఊపుతుందని అందరూ భావించారు. కానీ సాగు నీటి ఎన్నికల ప్రక్రియ ఎలాంటి హంగు ఆర్భాటా లు లేకుండా అత్యంత దయనీయంగా కొనసాగు తోంది. ఎన్నికల ప్రక్రియలో ద్వితీయ శ్రేణి నాయకులు ఎవరూ మొగ్గు చూపడం లేదు. దీనికి ప్రధాన కారణం ఆయా సాగునీటి చెరువుల నిర్వహణ అత్యంత దయనీయంగా ఉండడంతో అధికారులు తప్ప పార్టీ శ్రేణులు ఎవరు ముందుకు రావడం లేదు. సాగునీటి చెరువుల నిర్వహణ బాధ్యత పూర్తిగా రాజకీయ వత్తుడులా నేపథ్యంలో కొనసాగుతున్నాయి. ప్రధానంగా వీటికి సంబంధించి సాగునీటి

మిగతా 4లో

సూర్య

ఆదివారం | గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల | ANANTAPURAMU

అనంతపురము

॥ 15 డిసెంబర్ 2024 ॥

www.suryaa.com

## మూడు చోట్ల ఏకగ్రీవం... రామచంద్రపురంలో వాయిదా

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలో సాగునీటి సంఘాలు ఎన్నికలు నిర్వహించగా మూడు చోట్ల టిడిపి మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పొట్టి చెరువు ఆయకట్ట ఎన్నికలు ఓటర్లు రాకపోవడంతో వాయి దా వేసినట్లు అధికారులు తెలిపారు. శనివారం కూడేరు మండలం అరవ కూరు చెరువు ఆయకట్ట అధ్యక్షుడిగా ఈశ్వరయ్య ఉపాధ్యక్షుడిగా నరసిం హులను ఎన్నుకున్నారు. ఇప్పేరు ఆయకట్ట అధ్యక్షుడిగా పాండురంగ, ఉపాధ్యక్షుడిగా కుమ్మర శివన్నను ఎన్నుకున్నారు. మరుట్ల ఆయకట్టు అధ్యక్షురాలిగా శ్రీదేవి, ఉపాధ్యక్షుడిగా మధుసూదన్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి మద్దతుదారుల హవా కొనసాగింది. ఆయా గ్రామాల్లో జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు తాసిల్దార్ మహబూబ్ భాషా తెలిపారు. ఎన్నికల్లో ఎటువంటి సంఘటనలు జరగకుండా సీఐ రాజు, సిబ్బంది బందోబస్తు నిర్వహిం చారు. కూటమి పార్టీ మద్దతుతో గెలుపొందిన అధ్యక్ష ఉపాధ్యక్షులు తోపాటు మెంబర్లను టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు.



## ఘనంగా జేసీ అహిక రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్ట ణంలో 30 వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున ఆధ్వర్య ంలో తాడిపత్రి శాసన సభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి కుమార్తె జేసీఅహిక రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 30 వార్డ్ భగత్ సింగ్ నగర్ లో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహంలో పుట్టినరోజు సందర్భంగా బాలికల మధ్యలో కేక్ కట్ చేసి బాలికలందరూ జేసీ అహిక రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాలికలకు స్వీట్స్ పంపిణీ చేశారు.



## దాడికి గురైన మహిళ ఆత్మహత్య

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలంలోని టి.వీరాపురం గ్రామానికి చెందిన లేట్ బోయ శ్రీరాములు భార్య బోయ సువర్ణమ్మ (36) శుక్రవారం రాత్రి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన కథనం మేరకు వితంతువైన సువర్ణమ్మ చిల్లర కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తోంది .అయితే అదే గ్రామానికి చెందిన హనుమంత రాయుడు అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని తెలిపారు. శు క్రవారం సాయంత్రం వారిరువురి మధ్య చోటు చేసుకున్న గొడవ తెలుసు కున్న భార్య గంగమ్మ, తన చెల్లెలు అశ్వినితో కలిసి అక్కడకు చేరుకుం ది. ముగ్గురు కలిసి చిల్లర కొట్టులో ఉన్న సువర్ణమ్మ పై మూకుమ్మడి దాడి చేశారు .దీనికి మన స్థాపం చెందిన సువర్ణమ్మ దగ్గరలోనే ఉన్న తన ఇంటిలోకి వెళ్లి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి నట్లు తెలిపారు. ఈమె కు వివాహిత అయిన కూతురు, పదవ తరగతి చదువుతున్న 13 ఏళ్ల కుమారుడు రాఘవ ఉన్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు.

## నీలి నాలుక వ్యాధికి టీకాలు తప్పక వేయించాలి

### - పశు వైద్యులు ఏ రమేష్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రమనేపల్లి గ్రామంలో శనివారం పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ గొర్రెల మందలను సందర్శించారు. గొర్రెలు అనారోగ్యానికి గురి అవుతున్నాయని గొర్రెల కాపర్లు సమాచారం అందించిన వెంటనే పశువైద్యాధికారి గ్రామం చేరుకొని జీవాలను పరీక్షించి, నీలి నాలుక వ్యాధి లక్షణాలు ఉన్నాయని ఈ వ్యాధికి టీకాలు తప్పక వేయించాలని కాపరులకు సూచించారు. నీలి నాలుక వ్యాధి లో, పెదవుల వాపు, నాలుక వాపు ఉండి, మేత మేయడం మానేస్తాయి. అధిక జ్వరం కూడా ఉంటుందని, చికిత్స అందించకపోతే మరణించే అవకాశం కూడా ఉంటుందన్నారు. కనుక గొర్రెలు కాపర్లు అప్రమత్తంగా ఉండి ముందస్తుగానే నీలి నాలుక టీకాలు వేసుకోవాలని సూచించారు. అనారోగ్యంగా ఉన్నవాటికి చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు విజయ్ కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయకట్టు సాగునీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం, ఇప్పేరు గ్రామం నందు ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలను అధికారులు జరిపారు. గ్రామంలో ఉన్న ఆయకట్టు దారులు సంఘం సభ్యులుగా ఆరు మంది ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఆరుగురు సభ్యులలో ఆయకట్టు సంఘం ఛైర్మన్‌గా పరమి పాండురంగ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అలాగే వైస్ ఛైర్మన్ గా కుమ్మర శివయ్యను ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా ఇప్పేరు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాలతో, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి సూచనల మేరకు ఎన్ నాగేళ్ల వెంకట కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరుపుకున్నామని తెలుగుదేశం నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సాగునీటి సంఘం చైర్మన్ ,పి పాండురంగ కుమారుడు రమణ మాట్లాడుతూ ఈ అవకాశం మానాన్నకి ఇవ్వడం ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో గ్రామ ప్రజలకు ఆయకట్టు ఓటరు దారులకు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు ముఖ్యముగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల



కేశవకు పయ్యావుల శ్రీనివాసులకు రుణపడి ఉంటామని, మా మీద నమ్మకముతో ఈ గురుత రమైన బాధ్యతను అప్పగించినందుకు ఆయకట్టదారు లందరకు అందుబాటులో ఉంటూ వారు ఆదేశించే సూచనలను పాటిస్తూ ఇప్పేరు చెరువు అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పాటుపడతామని పేరుపేరునా అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సభ్యులుగా అంకె సావిత్రి, మిద్ది నాగరాజు, మరిది తిప్పారెడ్డి, దూదేకుల బాబులు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్‌వి కుమార్, దానమీక, బోయ నాగరాజు, సర్పంచ్ ఓబులేసు, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ భాష, ఏకిల శివమ్మ, ఎరుకల తిరుపతయ్య, నాగేశ్వరయ్య, స్కూల్ చైర్మెన్ పెద్దరాజు, సందీప్ చౌదరి, అంజి, దేవరాజు, ఎరుకల వీర, పరిమి రమణ, గుడ్డి సుబ్బన్న, పలువురు టీడీపీ కార్యకర్తలు, అధికారులు పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ శివ శంకర్, పోలీసులు నరసింహారాజు, ప్రతాప్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి

శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి తదుపరి ఉత్సవ మూర్తులను భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి తదనం తరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపములో కొలువుదీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తజనం పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలు

### రెండు ఏకగ్రీవం, ఒకటి వాయిదా - ఎన్నికల అధికారి సుధాకర్





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీరంగాపురం, గంగవరం, శీర్పి గ్రామాలలో సాగునీటి సంఘాల ఎన్నికలు 14వ తేదీ శనివారం నిర్వహించవలసి ఉండగా, అందులో రెండు చెరువుల ఎన్నికలు శ్రీరంగాపు రం, గంగవరం ఏకగ్రీవంగా టిడిపి బలపరిచిన అభ్యర్థులు ఎన్నుకోబడ్డా రని, శీర్పి చెరువు ఎన్నిక వాయిదా పడినట్లు ఎన్నికల అధికారి సుధాకర్ తెలిపారు. శ్రీరంగాపురం గ్రామ సాగునీటి ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన వారి పేర్లు అధ్యక్షులు ఈడిగ గంగప్ప, ఉపాధ్యక్షులు డి. వన్నూ రు స్వామి టీసీ నెంబర్లు 1. డి వన్నూరు స్వామి 2. ఎం లక్ష్మీదేవి 3. ఈడిగ గంగాధర్ 4. కె. లక్ష్మీదేవి 5. ఈ గంగప్ప 6. ఆర్. రత్నమ్మ వీరు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. అలాగే గంగవరం సాగునీటి ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన వారి పేర్లు అధ్యక్షులు ఎల్. రామా దేవి ఉపాధ్యక్షులు జి మల్లికార్జున, టిసి మెంబర్లు 1. ఎల్ .రామా దేవి 2. ఏ. శంకరప్ప3. హెచ్. కరిబసప్ప4. ఎస్. శ్రావ్య 5. జి. మల్లికార్జున 6. మన్నే సుజాత వీరు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. మూడవ చెరువు శీర్పి ఎన్నికల వాయిదా పడింది అని తెలిపారు. ఎన్నికల్లో పాల్గొన్న ఎన్నికల అధికారులు తహసిల్దార్ షర్మిల ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓ మల్లారెడ్డి, ఏవో పృథ్వి సాగర్, ఈఓఆర్‌డి నాగేశ్వర శాస్త్రి, వీఆర్వోలు పంచాయతీ సెక్రెటరీ, మండల టిడిపి నాయకులు, గ్రామ నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కబడ్డీ క్రీడాకారులు ఎంపిక



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని రైల్వే గ్రౌండ్ లో శనివారం ఉమ్మడి అనంతపురం, సత్యసాయి జిల్లా కబడ్డీ ఎంపిక జరిగింది. ఎంపికైన క్రీడాకారులు రావుల పాలెం లో జరిగేటటు వంటి రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని, 22 నుంచి 25వ తారీకు వరకు ఈ పోటీలు జరుగునని ఉమ్మడి అనంతపురం జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ లక్ష్మణ్ తెలిపారు. పూర్తి వివరాలకు 9441053041, 99662 24669 నెంబర్లలో సంప్రదించగలరని కోరారు.

## కలుగులో దాక్కున్న ఎలుకలు బయటకొచ్చి కీస్ కీస్ మంటున్నాయి..

▸▸ మొదటి పేజీ తరువాయి

జింకా సూర్యనారాయణ, మాజీ ఎంపిపి రంగయ్య కలసి ఆమె మాట్లాడుతూ అసలు వైసీపీ నాయకులకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా అని నిలదీశారు. మరీ ముఖ్యం గా కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లా రైతులకు చేసిన ద్రోహం అంతా ఇంతా కాదన్నారు. అసెంబ్లీ సాక్షిగా రైతులకు 2,378 కోట్ల పరిహారం ఇస్తున్నాం అని ప్రకటించి ఆ తర్వాత దానిని ఎగ్గొట్టింది మీరు కాదా అని నిలదీశారు. రైతులకు ఇంత అన్యాయం జరుగుతుంటే.. ఈ జిల్లాలో ఉన్న 12మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎవరైనా ప్రశ్నించారా అని మండిపడ్డారు. అనంతపురం జిల్లాలో సాగునీటి వనరులు తక్కువగా ఉన్న నేపథ్యంలో సూక్ష్మ సేద్యంకు గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో సహకారం అందించారని గుర్తు చేశారు. అందుకే రైతులు విరివిగా పండ్ల తోటలు సాగు చేశారన్నారు. కానీ అదే గత ఐదేళ్లలో ఎంత మంది రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇచ్చారో ధైర్యం ఉంటే సమాధానం చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ అన్ని వర్గాలకు మంచి చేస్తోందన్నారు. ప్రస్తుతం పంటలకు గిట్టుబాటు ధరలు లేని నేపథ్యంలో.. మద్దతు ధర ఇచ్చి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆరునెలలుగా కనిపించని వారంతా.. ఇప్పుడు బయటకొచ్చి రైతులపై ప్రేమ ఉన్నట్టు డ్రామాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి డ్రామాలను రైతులే కాదు ఏ ఒక్కరు నమ్మే పరిస్థితుల్లో లేరన్నది వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

## మండ్లిచెరువు సాగునీటి సంఘం అధ్యక్షులుగా రామ్మూర్తినాయుడు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండ్లిచెరువు సాగునీటిసంఘం అధ్యక్షులుగా సజ్జలరామ్మూర్తి నాయు డు ఉపాధ్యక్షులుగా కురుబ లోకేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శనివారం జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా టీడీపీనేత సజ్జలరామమూర్తి నాయుడు, ఉపాధ్యక్షులు గా కురుబ లోకేష్, డైరెక్టర్లుగా నేసే హనుమక్క, హెూసూరు రమాదేవి, లేపాక్షి హనుమంతు, మఠం మల్లికార్జునలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, టిడిపి నేత దేవినేని ధర్మతేజ్ మరియు స్థానిక టిడిపి నాయకుల సహకారంతో చేరువు ద్వారా ప్రజలకు జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తానన్నారు.

## దేవాలయ హుండీ చోరీకి పాల్పడిన వ్యక్తికి దేహశుద్ధి చేసిన పులమతి గ్రామ ప్రజలు

**హిందూపురం మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండలం



పులమతి ప్రధాన రహదారిలో వెలసిన అభయాంజ నేయ స్వామి దేవాలయం లో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో చోరీకి పాల్పడ్డ దొంగ.గుర్తుతెలియని దుండగుడు రెండు మూడు రోజులు గా గ్రామంలోనే తిష్టవేసి రాత్రి వేళలో విగ్రహం సమీపంలోని నిద్రిస్తుండేవాడు. గ్రామంలో శుక్రవారం హనుమ జయంతి సందర్భంగా భక్తాదులు స్వామివారికి పూజలు గావించి విరివిగా కానుకలు సమర్పించి ఉంటారని ఆలోచించిన దొంగ అర్ధరాత్రి సమయంలో విగ్రహం చుట్టూ ఉన్న ఇనుప కడ్డీలను తొలగించి లోపల భాగంలో ఉన్న హుండీని పగలగొట్టి దాదాపు 20 వేల రూపాయలు నగదును దోచుకున్నాడు. అయితే చోరీకి పాల్పడ్డ దొంగను గుర్తించిన గ్రామస్తులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ వ్యక్తిపై పోలీస్ వారు కంప్లైంట్ ను రిజిస్టర్ చేసి ఎంక్వయిరీ మొదలు పెట్టారు.

## కారులో తరలిస్తున్న

# కర్ణాటక మద్యం పట్టివేత

### ముగ్గురు అరెస్ట్ , కారు స్వాధీనం



రాయదుర్గం, మేజర్ న్యూస్: కర్ణాటక నుండి అక్రమంగా కారులో తరలిస్తున్న. 90 ఎం.ఎల్. సామర్థ్యం కలిగిన 20 బాక్సుల హేవర్డ్స్ టెట్రా పాకెట్లను పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎస్. మహేష్ కుమార్ తెలిపారు. స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రాబడిన సమాచారం మేరకు డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య , అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి , ఇన్‌చార్జ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రేవతి ఆదేశాలతో శనివారం తెల్లవారు జామున స్థానిక మొలకాలమూరు చెక్ పోస్ట్ వద్ద దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే ఓ ఎరుపు రంగు కారు అటుగా వస్తూ మమ్మల్ని చూసి కాలహారులో ఉన్న వ్యక్తులు పరుగులు తీశారు . మా సిబ్బంది వెంబడించి ముగ్గురు వ్యక్తులను పట్టుకుని కారు స్వాధీనం చేసుకుని విచారించినట్లు తెలిపారు. ఇందులో పై తోటకు చెందిన నాయకుల హనుమంతు, వేపరాల గ్రామానికి చెందిన బోయలింగప్ప, రేకులకుంట గ్రామానికి చెందిన వరప్రసాద్ లుగా గుర్తించామన్నారు. పై ముగ్గురు ఇదివరలోనే అక్రమ కర్ణాటక మద్యం రవాణా లో ముద్దాయిలుగా ఉన్నాని వెల్లడించారు .పట్టుకున్న ఏపీ 09 బి.టి.8672 హుండాయ్ వర్ణ కారు విలువ సుమారు మూడు లక్షల రూపాయలు , 20 బాక్సుల టెట్రాపాకెట్ల మద్యం విలువ లక్ష రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు . ముగ్గురు వ్యక్తులపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి ముద్దాయిలను రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. అక్రమంగా కర్ణాటక మద్యం తరలించే వారిపై ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని కావున అక్రమ మద్యం రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రాయదుర్గం ఎక్సైజ్ శాఖ పరిధిలోని పాత ముద్దాయిలను కూడా మరొక్కసారి హెచ్చరిస్తున్నట్లు ఆయన తెలిపారు. అక్రమ కర్ణాటక మద్యం రవాణా చేసి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు అలాగే ఎవరైనా కర్ణాటక మద్యం అక్రమంగా రవాణా చేసి అమ్మినట్లు తెలిస్తే ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్ ,హెడ్ కానిస్టేబుళ్లు పురుషోత్తం , హరి, కానిస్టేబుళ్లు లాలు, వెంకటేష్, కవీంద్ర , శాంతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్.బి. వంక గొల్లలదొడ్డి గ్రామం వద్ద ఎలుగుబంటి మృతి

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ డీఆర్ఓ దామోదర్ రెడ్డి



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండల పరిధి లోని పరిధిలోని ఆర్.బి వంక గొల్లలదొడ్డి గ్రామ సమీపాన శనివారం రాత్రి విద్యుత్ షాక్ కు గురై ఎలుగుబంటి మృతి చెందింది. ఈ సంఘటన తెలుసుకున్న ఫారెస్ట్ డిఆర్ఓ మరియు ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ఎలుగుబంటి మృతి కి గల కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ డీఆర్ఓ మాట్లాడుతూ వ్యవసాయ తోటలో విద్యుత్ డీపి ఏర్పాటుకు నిర్మించిన కట్ట పైకి ఎలుగుబంటి ఎక్కేందుకు ప్రయత్నించి నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే విద్యుత్ వైర్ తగిలి ఎలుగుబంటి మృతి చెందినట్లు నిర్ధారించామని ఆయన తెలిపారు. మృతి చెందిన ఎలుగు బంటి కి పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేసినట్లు ఆయన తెలిపారు.

## బాల సదన్ విద్యార్థులకు ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యం లో స్థానిక బాల సదన్ విద్యార్థులకు ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శివ భార్య వైష్ణవి జన్మదినం పురస్కరించుకుని దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి అతిథులుగా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వనజా అక్కమ్మ, ఎస్ ఎస్ బి ఎఎన్ రిటైర్డు ప్రిన్సిపాల్ డా. పతికి రమేష్ నారాయణ, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శివ, వైష్ణవి, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ సుంకర రమేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బీసాటి జీవన్ కుమార్, జయ మారుతి, సూపరింటెండెంట్ నేతాజీ బి హాజరయ్యారు. ఈ సందర్భం గా అతిథులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఇలాంటి ప్రతేక రోజులలో బాల సదన్ లో విద్యార్థులతో గడుపుకోవాలని పేర్కొన్నారు. ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇక్కడ ఉంటున్న విద్యార్థులతో కలిసి పుట్టిన రోజు జరుపుకోవడం చాల అభినందించదగ్గ విషయం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యాపకులు జి. ప్రిసిల్లా, షేక్ చాందినీ, లావణ్య ఆఫిస్ సబార్డినేట్ అమినాబి తదితరులు పాల్గొన్నారు.

## నూతన రథం తయారీకి రూ.10,116లు విరాళం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెన్న హోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ నూతన బ్రహ్మరథం తయారీకి భక్తులు, దాతలు విరివిగా విరాళాలు అందజేయాలని పెన్నహోబిలం దేవాలయ కార్య నిర్వహణాధికారి సాకే రమేష్ బాబు శనివారం పిలుపునిచ్చారు. ఉరవకొండ పట్టణానికి చెందిన సల్లాపురం రామన్న, వారి ధర్మపత్ని హనుమక్క గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు సల్లాపురం ప్రసాద్, వారి కుటుంబ సభ్యులు నూతన రథం తయారీకి రూ. 10,116ల విరాళం అందజేసినట్లు దేవాలయ కార్యనిర్వాణాధికారి తెలిపారు. దాతలు నూతన రథం తయారీకి నగదు రూపంలో విరాళాన్ని సమర్పించగా, దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు సంబంధిత రసీదును వారికి అందజేశారు. ఇప్పటికే దాతలు, భక్తాదులు రథం ఏర్పాటుకు పెద్ద ఎత్తున తమ వంతు విరాళాలు అందించి సహకరించారని, వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే నూతన బ్రహ్మరథం ఏర్పాటుకు టెండర్లు ఖరారైనట్లు, రథం తయారీకి ఏర్పాట్లు సైతం చురుగ్గా సాగుతున్నట్లు ఆయన గుర్తు చేశారు. భక్తులు, దాతలు విరివిగా విరాళాలు అందించి నూతన రథం తయారీకి తమ వంతు తోడ్పాటు అందించాలని కోరుతున్నట్లు సాకే రమేష్ బాబు తెలిపారు.

## బూదగవిలో ప్రశాంతంగా...

# సాగునీటి సంఘాల ఎన్నికలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదగవి గ్రామంలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకు నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. బూదగవి మైనర్ ఇరిగేషన్ ట్యాంకు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా కేపి తిమ్మప్ప, ఉపాధ్యక్షులుగా కె.బి తిమ్మక్కను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ఉరవకొండ ఏవో శుభకర్ ప్రకటించారు. ఎన్నికల ప్రక్రియను ఉరవకొండ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా పర్యవేక్షించారు. తొలుత ప్రాదేశిక సభ్యుల ఎన్నిక నిర్వహించి, అనంతరం అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపిక జరిగినట్లు ఆయన వెల్లడించారు. ఎం రామాంజనేయులు, ఏ రవి, కేపి తిమ్మప్ప, ఏ నాగరాజు, కే శ్రీనివాసులు, కె.బి తిమ్మక్కలను ప్రాదేశిక సభ్యులుగా ఎన్నుకున్నట్లు చెప్పారు. ఎన్నికైన వారితో ప్రమాణ స్వీకారం చేయించి వారికి డిక్లరేషన్ ఫారం అందజేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. స్థానిక తెదేపా నాయకులు, మాజీ సర్పంచ్ చిరంజీవి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామస్వామి, గ్రామ రైతులు ఎన్నికలలో గెలుపొందిన అధ్యక్షులు కేపి తిమ్మప్ప, ఉపాధ్యక్షురాలు కే.బి తిమ్మక్క, మిగతా ప్రాదేశిక సభ్యులను పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు కృష్ణ కీర్తి, రాధమ్మ, అరుణ, సంధ్య, ఉల్లిగప్ప, వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శులు శ్రీరాములు, బాల వెంకటేశులు, ప్రసాద్ గౌడ్, రాఘవేంద్ర, డిజిటల్ అసిస్టెంట్ విజయ్, వీఆర్ఏ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా.. కూటమి ప్రభుత్వం శ్రమిస్తోంది

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం జిల్లా ఉరవకొండ ఎస్ కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో శనివారం మెగా జాబ్ మేళ నిర్వహించగా, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మెగా జాబు మేళాలను ప్రారంభించారు. పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించగా, జాబ్ మేళాకు 60ప్రైవేటు కంపెనీల హాజరయ్యారు. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని, కంపెనీల రాకతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆర్థిక మంత్రి కేశవ్ చెప్పారు. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్ శ్రమిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఖాళీ ఉపాధ్యాయ నియామకాల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేసినట్లు ఆర్థిక మంత్రి కేశవ్ గుర్తు చేశారు. దాదాపు 5,000మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ మేళాలో 7వ, 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదివిన వారిపై ప్రధానంగా దృష్టి పెట్టామని, ఉన్నత చదువులు చదివినవారు బయటకు పోయి ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నారని, 7వ, 10వ తరగతి ఇంటర్మీడియట్ చదివినవారు పోలేకపోతున్నారని, వారికి అవకాశాలు కల్పించాలన్న సదుద్దేశంతో ఇలాంటి మెగా జాబ్ మేళాను ఇక్కడికి తీసుకొచ్చినట్లు చెప్పారు. కంపెనీలు ఈరోజు ఉదయం నుంచి సాయంత్రంలోపు జాబ్ సెలక్షన్ ఇంటర్వ్యూలు చేసే విధంగా ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇది తొలి ప్రయత్నంలో భాగమేనని, భవిష్యత్తులో తిరిగి ఉద్యోగ మేళాలు నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నట్లు నిరుద్యోగ యువతకు మంత్రి భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులు వారి పిల్లల కోసం ఏమి కోరుకుంటున్నారో దానిని నెరవేర్చడమే లక్ష్యంగా పిల్లలను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు పంపించి, ప్రభుత్వ ఖర్చులతో వారికి శిక్షణ ఇప్పించి, వారికి ఉద్యోగాలు వచ్చే విధంగా తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తున్నామని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగం రానివారు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, మరిన్ని అవకాశాల కోసం తమ నైపుణ్యతను పెంపొందించుకోవాలని మంత్రి కేశవ్ గుర్తు చేశారు. కేశవ్ వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి, మరింత మెరుగ్గా, సులభతరంగా, నాణ్యతతో, పారదర్శకంగా జాబ్ మేళాను నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీలలో ఎంపికైన యువతి యువకులకు ఉద్యోగ నియామక పత్రాలను మంత్రి కేశవ్ తన చేతుల మీదుగా అందజేశారు. ఎంపికైన యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దానిలో మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, ఉరవకొండ తాసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ ,తెదేపా నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, అనంతపురం జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, మండల పార్టీ కార్యదర్శి జంగడి గోవిందు, మాజీ ఎంపీపీ ప్రతాప్ నాయుడు, కార్యనిర్వాహకులు ప్యారం కేశవానంద, చల్లా భగవాన్, తేదేపా నాయకులు, మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప, పాతపేట గోవిందు, మాజీ ఎంపీటీసీ సుంకన్న తదితరులు పాల్గొన్నారు. మెగా జాబ్ మేళాలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తనయులు విక్రమసింహ, విజయసింహ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



## బహిరంగ ప్రకటన

భారత్ పెట్రోలియం కంపెని లిమిటెడ్ (BPCL) వారు సర్వే 226-2, కొత్త చెరువు గ్రామము, కొత్త చెరువు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ వద్ద **900.00 చదరపు మీటర్ల విస్తీర్ణం, తూర్పు, పడమర, ఉత్తరం** శ్రీ బసన్న గారి ఉదయ్ కుమార్ కు చెందిన భూమి మరియు **దక్షిణాన SH 57,** కొత్తచెరువు TO పెను గొండ మెయిన్ రోడ్డు హద్దులుగా గల స్థలంలో రిటైల్ ఔవుట్ లెట్ నెలకొల్పుటకు ప్రతిపాదిస్తున్నదని తెలియజేయడమైంది. ఇందు నిమిత్తం **శ్రీ బసన్న గారి ఉదయ్ కుమార్ తండ్రి బసన్న గారి గోపాల్,** కొత్త చెరువు గ్రామము, కొత్తచెరువు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి నుండి సదరు భూమి లీజుకు, తీసుకో బడుచున్నది. సదరు ఆస్తిపై ఏవిధంగానైనా, ఏదైనా హక్కు లేదా క్లెయిమ్ కలిగిన ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ (వ్యవస్థీకృత లేదా వ్యవస్థీకృతం కాని) నేటి నుండి 7 రోజులులోగా తమ క్లెయిమ్‌కు మద్దతుగా సంబంధిత మరియు అవసరమైన టైటిల్ డాక్యుమెంట్స్‌తో దిగువ తెలిపిన చిరునామాలో దిగువ సంతక దారుకు వాటిని తెలియజేయవలెను.

సంప్రదించుట కొరకు : **టెరిటరీ మేనేజర్ (రిటైల్), నెల్లూరు,**
**భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్,**
**26-3-171/1, బి.వి.నగర్, మిని బైపాస్ రోడ్డు నెల్లూరు సిటీ,**
**శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ 524004.**



## ఏఐ ఇంటిగ్రేటెడ్ నెక్స్ట్ జనరేషన్ సెమీ కండక్టర్ డివైసెస్‌పై జాతీయ స్థాయి ఎఫ్‌డీపీ

**పోస్టర్ ఆవిష్కరించిన పివికెకె కళాశాల చైర్మన్ డా.పల్లె కృష్ణ కిషోర్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** పి వి కె కె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 16 నుండి 21 వరకు జాతీయ స్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) ఏఐ ఇంటిగ్రేటెడ్ నెక్స్ట్ జనరేషన్ సెమీకండక్టర్ డివైసెస్ అనే అంశంపై జరగబోతోంది. ఈ ఎఫ్‌డీపీ ద్వారా సెమీకండక్టర్ టెక్నాలజీలో కొత్త ట్రెండ్స్, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర, అన్వయంపై లోతైన అవగాహన కల్పించనున్నారు. దేశవ్యాప్తంగా వివిధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొనబోతున్నారు. కార్యక్రమంలో వ్యాసాలు, ప్రాజెక్టుల వివరాలు, తాజా ఆవిష్కరణలు పరిశోధనాల పై ప్రత్యేకంగా చర్చ జరుగుతుంది. దీనికి సంబంధించిన పోస్టరును శనివారం కళాశాల చైర్మన్ డా. పల్లె కృష్ణ కిషోర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమం లో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డా. కిరణ్ కుమార్, డా. లక్ష్మీ నరసప్ప, డా. చంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలపై నాయకుల్లో విముఖత

▸▸ మొదటి పేజీ తరువాయి



చెరువుల నిర్వహణ అత్యంత దయనీయం గా మారింది. లష్కర్లు, సిబ్బంది లేకపోవడంతో నిర్వహణకు ఎలాంటి బాధ్యతను వహించడం లేదు. దీంతో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియకు పార్టీ శ్రేణులు అధికార పార్టీ నాయకులు పూర్తిగా దూరమయ్యారు. గతంలో సాగునీటి చెరువుల వద్ద లష్కర్లు ఇతర సిబ్బంది ఉండడంతో ఎప్పటికప్పుడు వాటిపై పెద్ద ఎత్తున ఆశావాహులు అధిక సంఖ్యలో ఉండేవారు. కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితి కొనసాగడం లేదు. దీనికి తోడు సాగునీటి చెరువుల వద్ద ఇటీవల సుబ్బరాయ చెరువుకు గండి పడితే షట్టర్లకు బదులు కేవలం సిమెంటు ఇటుకలతో గండిని పూడ్చి ఏకంగా చేతులు దులుపుకున్నారు. ఇలాంటి నేపథ్యంలో వీటిపై పెద్దగా సుముఖతను వ్యక్తం చేయడం లేదు. సాధారణంగా అధికార పార్టీ కనుసనలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగాల్సిన ఎన్నికల పూర్తిగా సప్పగా కొనసాగుతున్నాయి.

## సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఏకీగ్రవం

**గుత్తి, మేజర్ న్యూస్ :** సాగునీటి సంఘాల ఎన్నికల్లో టిడిపి మద్దతు



దారులు ఏకీగ్రవంగా ఎన్నికయ్యారు. శనివారం మండలంలోని ఏన్నికల అబ్జర్వర్ తహశీల్దార్ డి ఓబులేసు పరివేక్షణలో ఆరు చెరువులకు ఆరు కాలువలకు సాగునీటి సంఘాల ఎన్నికలను స్థానిక బాలికల పాఠశాల పెద్దొడ్డి మూడు కేంద్రాలు అబ్బేదొడ్డి, కొత్తపేట, కరిడికొండ గ్రామాల్లో ఎన్నికల ఆధికారులు నిర్వహించారు. ఎన్నికలను గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ పరిశీలించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులు ఏకీగ్రవం అయ్యాయి. గుత్తి చేరువు అద్యక్షులు కేశవనాయడు, ఉభిచేర్ల చరువు అద్యక్షులు శ్రీనివాసులు, బాచుపల్లి అద్యక్షులు రంగస్వామి, కొత్తపేట అద్యక్షులు నాగభూషణం, మముదూరు చేరువు అద్యక్షులు రఘునాథరెడ్డి, పెద్దొడ్డి 1 కాలవల అద్యక్షులు రామకృష్ణ, పెద్దొడ్డి 2 కేపి నాగరాజు, పెద్దొడ్డి 3 డి.నాగరాజు, మార్నెపల్లి, అప్ప రామకృష్ణ, మమూడురూ శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఎన్నికైనా అద్యక్షులు, ఉపాద్యాక్షులు సభ్యలను ఎన్నికల ఆధికారులు డిక్లరేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఆధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కదిలిన యంత్రాంగం

**ప్రభుత్వ మెడిసిన్ నేల పాలు వ్యవహారం పై కలెక్టర్ సీరియస్**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, తహసిల్దార్ ఇతర యంత్రాంగం**

**నిర్లక్ష్య వైఖరి పై తీవ్ర అసంతృప్తి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని ప్రసన్నయపల్లి వద్ద ప్రభుత్వ మెడిసిన్ నేలపాలు అనే శీర్షిక సూర్య నేటి దినపత్రికలో ప్రచురితమైన కథనంతో అధికారం యంత్రాంగం కదిలారు. ఈ కథనానికి సంబంధించి అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో శనివారం ఉదయం సంబంధిత అధికారులను ఆయన పరుగులు పెట్టించారు. ఈ అంశానికి సంబంధించి పూర్తి నివేదికను తనకు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఈ బి దేవి, రాప్తాడు తహసిల్దార్ పీ విజయ కుమారి శనివారం మధ్యాహ్నం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ అంశానికి సంబంధించి వందల సంఖ్యలో ప్రభుత్వ మెడిసిన్ నేలపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అంశానికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కి ఎలాంటి సంబంధం లేదని నిర్ధారించారు. వీటి వ్యవహారం కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించినవిగా వారు నిర్ధారించారు. ఏపీ ఎం ఎస్ ఐ డి సి వారి నేతృత్వంలో కంటి వెలుగు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వాటిని అందించినట్లు నివేదికలు అందించారు. కనీసం ఓపెన్ కూడా చేయకుండా బాక్స్ మొత్తం దాని ఎక్స్పైరీ అయిపోయేంతవరకు తమ వద్ద ఉంచుకొని తీవ్ర నిర్లక్ష్యం చేశారని అధికార యంత్రాంగం గుర్తించారు. వీటికి సంబంధించి జె 003 బ్యాచ్ నెంబర కలిగిన మెడిసిన్స్ కావడంతో వాటిని కంటి వెలుగు కార్యక్రమం అధికారికి వాటిని అందించినట్లు నివేదికలలో ఉండడంతో వాటిని గుర్తించారు. దీంతో వైద్య ఆరోగ్య శాఖ తో పాటు ఇతర అనుబంధ శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు సంబంధిత వ్యవహారానికి సంబంధించి పూర్తి నివేదికను శనివారం మధ్యాహ్నం అందజేశారు.

### ఎందుకీ నిర్లక్ష్యం

వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో వివిధ శాఖలు అనుబంధంగా విధులు నిర్వహిస్తుంటాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంబంధిత మందులు ఎక్స్పైరీ ముగిసిన తరువాత వాటిని పూర్తిగా ప్రభుత్వా నిబంధనలను అనుసరించి తప్పనిసరిగా వాటిని లిఖితపూర్వకమైన విధానంతో డిస్పోస్ చేసి ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా వ్యవహరించాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య శఖ అధికారుల ది. కానీ తమ నిర్లక్ష్యమైన విధుల వల్ల ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వ్యవహారం రోజురోజుకు మితిమీరి పోతోంది. అధికారుల అలసత్వం ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి వ్యవహారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనీస నిబంధనలను పాటించకుండా వందల సంఖ్యలో మందులను అక్కడ పారవేసిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఉందని సంబంధిత కాలనీవాసులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సాధారణంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రాథమిక వైద్యశాలలు, సచివాలయాలు, అర్బన్ హెల్త్ సెంటర్లకు కేవలం ఒక బాటిల్ అందించాలంటే ఎంతో ఆలోచించే పరిస్థితి ఉంది. దీనికి తోడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అక్కడ నిరుపయోగంగా పడవేసిన బాటిల్ కు సంబంధించి ఆసుపత్రిలో తీవ్రమైన కొరత ఉండడంతో అత్యంత జాగ్రత్తగా వాడుకుంటున్నారు. కానీ ఇక్కడ మాత్రం ఎక్స్పైరీ ముగిసిన తర్వాత ఎవరికీ ఉపయోగపడకుండా ఇలా పాడవేయడంపై తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అంశానికి సంబంధించి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటారా....... లేక గాలికి వదిలేస్తారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కఠిన నిర్ణయాలతో ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణ పనుల్లో... నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలో రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి, సిమెంటు రోడ్డు సకాలంలో పూర్తి చేయాలని తెదేపా నాయకులు, మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప తెలిపారు. మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో రూ.10లక్షల ఉపాధి నిధులతో జరుగుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను శనివారం మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప పరిశీలిం చారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కృషితో మంజూరైన ఉపాధి నిధుల్లో భాగంగా గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి కొండ రాస్తా నుంచి గ్రామ సచివాలయం వరకు 240 మీటర్ల సిమెంటు రోడ్డు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంకలపాటి లక్ష్మీ, పంచాయతీ వార్డు సభ్యులు సాకే ఆంజనేయులు, ధూపం బోగేష్,జే. మోహన్, బి. రాజేష్, బి. సువర్ణమ్మ, కే. చంద్రకళ, తెదేపా శ్రేణులు వి. మోహన్, బన్నెల రామకోటి, చాకలి హనుమంతు, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, మాజీ వైస్ సర్పంచ్ ఓబులేసు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీర్ రవీంద్ర పాల్గొన్నారు.

## కలెక్టర్ సార్.. కంబదూరు ఎంపిడిఓ పోస్ట్ ఖాళీ

**-12పంచాయతీలకు ఇద్దరే కార్యదర్శులు - గాడితప్పుతున్న పరిపాలన విభాగం - ఉన్నతాధికారులు స్పందించాలని మండల ప్రజలు వినతి**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల పరిషత్ కార్యాలయం నందు సిబ్బంది కొరత కారణంగా కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఎంపిడిఓ పోస్ట్ ఖాళీగా ఉన్నందున కళ్యాణదుర్గం ఎంపిడిఓ ఇన్చార్జ్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఇక ఏఓ తిప్పయ్య ఈఓఆర్డీ మాత్రమే కార్యాలయ సిబ్బందిగా విధులను నిర్వర్తిస్తున్నారు. మండలంలో 12 గ్రామ పంచాయతీ లుండగా కేవలం ముగ్గురు పంచాయతీ కార్యదర్శులున్నారు. ఆ ముగ్గరిలో కూడా వీరశేఖర్ అనే పంచాయతీ కార్యదర్శికి కంబదూరు పంచాయతీ కార్యదర్శి గా ఇన్చార్జ్ బాధ్యతలను అప్పగించగా, ఇటీవల జరిగిన రాఘవేంద్ర బాబు ఆత్మహత్య ఘటన కారణంగా సెలవులో వెళ్లిపోయారు. ఇక మిగిలింది సురేష్, మహేష్ లిద్దరితో 12 గ్రామ పంచాయతీల బాధ్యతలను నిర్వహించాల్సి ఉంది. విద్యాభివృద్ధిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన సంస్కరణలలో భాగంగా అపార్ కోసం విద్యార్థులు జనన ధృవీకరణ పత్రం కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు చొరవ చూపి పరిష్కరించాలి అవసరం ఎంతైనా ఉందని వారు కోరుతున్నారు.



## తండ్రి బాటలో తనయుడు.. బాలయ్య సేవలు అమోఘం!!

▸▸ మొదటి పేజీ తరువాయి

మరుగుదొడ్లు సక్రమంగా లేకపోవడం, తాగునీటి వద్ద పాచిపట్టడం, డార్మెటరీలో వసతులు సక్రమంగా లేకపోవడం వంటి సమస్యలను తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన వ్యక్తిగత కార్యదర్శుల ద్వారా దాదాపురు రూ. 40 లక్షలు నిధులు వెచ్చించి వెంటనే సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. దీంతో కేవలం 15 రోజుల వ్యవధిలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ దగ్గరుండి పనులను చేయించారు. ముఖ్యంగా హాస్టల్లో మరుగుదొడ్లను డెమోలిష్ చేసి టైల్స్ వేయించారు, పెయింటింగ్ చేయించారు. దోమలతో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని విద్యార్థులు నిద్రించే గదులలో లేటెస్ట్ మోడల్ సీలింగ్ ఫ్యాన్స్,కిటకీలకు దోమతెర వంటివి అమర్చారు. అదేవిధంగా చలికాలంలో విద్యార్థులు చన్నీటి స్నానంతో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని సోలార్ వాటర్ హీటర్ ను ఏర్పాటు చేయించారు. మొత్తం హాస్టల్లో అన్ని గదులకు, బెంచీలకు పెయింటింగ్ వేయించారు. రాత్రి వేళల్లో విద్యార్థులు బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్న తరుణంలో లేటెస్ట్ లైటింగ్స్ ఏర్పాటే చేయించారు. తాగునీటి సమస్యకు చెక్కుపెట్టే విధంగా కొత్తగా పైపులు ఏర్పాటు చేసి సింటెక్ ట్యాంకులను అమర్చారు. ప్రస్తుతం విద్యార్థులకు ఈ విధమైన సౌకర్యాలు ఉండడం పట్ల పాఠశాల సిబ్బంది కూడా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు వారి వ్యక్తిగత కార్యదర్శులకు స్థానిక నాయకులకు ప్రిన్సిపల్ సుందర్ రాజ్, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# పురంలో జర్నలిస్టులు వినూత్న నిరసన



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : కడప జిల్లా వేములవాడలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం జర్నలిస్టులపై జరిగిన దాడులను ఖండిస్తున్నామని స్థానిక మీడియా ప్రతినిధులు శనివారం హిందూపురంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా వ్యవహరిస్తూ సమస్యలపై స్పందిస్తూ సమాజ సేవకు అంకితమైన మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం హేయమైన చర్యయని అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు శాంతియుతంగా శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పత్రికా స్వేచ్ఛను, రాజ్యాంగాన్ని కాపాడాలంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూపురం జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జిల్లా వాలీబాల్ టోర్నమెంట్‌కు సామకోటి ఆర్థిక సాయం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ సంబంధించిన బహుమతులు గాను 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించినట్లు సామకోట ఆదినారాయణ తెలియజేశారు. జిల్లాలో ఉన్న వాలీబాల్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. వాలీబాల్ టోర్నమెంట్ డిసెంబర్ 24న మొదల కానుంది. మొదటి బహుమతి 30,016లు రెండో బహుమతి 20,016 మూడో బహుమతి 10,016 అందజేయున్నట్లు తెలియజేశారు. వివరాలకు సంప్రదించాలంటే కింది నంబర్లను సంప్రదించాలని తెలియజేశారు. 9949910881, 9177506346 క్రీడాకారులు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు సామకోటి ఈశ్వర్, సామకోటి రాజా, మంజు, సాదిక్ వలి ఆర్గనైజర్లు దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ శివ తదితరులు పాల్గొన్నారు

# సాగునీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షుడిగా దేవిశెట్టి సంజీవరాయుడు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం కొత్తచెరువు మండలం సాగునీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు శనివారం నిర్వహించారు ఎన్నికలలో ఏకగ్రీవంగా ఉపాధ్యక్షుని పదవి కైవసం చేసుకున్న జనసేన మద్దతుదారుడు దేవి శెట్టి సంజీవ రాయుడు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పుట్టపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ ను ఎన్నిక కాబడిన వారు పూలమాలలతో సత్కరించారు. ఉపాధ్యక్షులు దేవిశెట్టిసంజీవరాయుడు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సాగునీటి వినియోగదారుల సంఘం సేవలో పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ , టీడీపీ నాయకుడు సుబ్బిరెడ్డి టౌన్ కన్వీనర్ జంగం శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు అల్లాడి జయరాం, నాగభూషణ చంద్ర , బుక్కపట్నం కొత్తచెరువు సాగునీటి సంఘం సభ్యులు పాల్గొన్నారు

# సాగునీటి సంఘం అధ్యక్షుడిగా శివయ్య ఎన్నిక ఏకగ్రీవం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని సిద్దారంపురం గ్రామం లో సాగునీటి సంఘం ఎన్నికలలో 6 మంది కి 6 మంది డైరెక్టరులు ఏకగ్రీవం ఎన్నికయ్యారు . సిద్దారంపురం సాగునీటి సంఘం అధ్యక్షులు గా పెద్ద శివయ్య, ఉపాధ్యక్షులు గా చంద్రమౌళి రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నిక కబడ్డారు. ఎన్నికైన వారికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



## మైనారిటీల సంక్షేమ పథకాలు

# అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలి

**– సమీక్ష సమావేశంలో ఏపీ ప్రభుత్వ మైనారిటి సలహాదారుడు ఎం.ఏ.షరీఫ్ ఆదేశం**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులందరికి అందేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ మైనారిటి సలహాదారుడు ఎం.ఏ.షరీఫ్ ఆదేశించారు. శనివారం నగరం లోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో మైనారిటీ వెల్ఫేర్, కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు, మైనారిటీ వసతి గృహాలపై ఆయా శాఖల అధికారులతో ప్రభుత్వ సలహాదారుడు ఎం.ఏ.షరీఫ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి శాఖను అనగా మైనారిటీ వెల్ఫేర్, మైనారిటీ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు, మైనారిటీ వసతి గృహాలు (ప్రీ మెట్రిక్ పోస్ట్ మెట్రిక్), ఉర్దూ అకాడమీ శాఖలలో గతంలో నిర్వహించిన, ప్రస్తుతం నిర్వహించుచున్న అభివృద్ధి పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖలో పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు, సమస్యలను సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఉమ్మడి అనంత పురం జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, జి. రామసుబ్బారెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.సుబ్రమణ్యం, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ షేక్ రహీం, క్రిస్టియన్ మైనారిటీ డిపిఎం మధుసూదన్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (పోస్ట్ మెట్రిక్ అండ్ ప్రీ మెట్రిక్),ఉర్దూ అకాడమీ (అనంతపురము, కదిరి, తాడిపత్రి) , ఆ శాఖల ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పౌరసమాజానికి కరదీపికగా దోహదపడిన

# “అనంత కరువు–ఇనుప గజ్జల తల్లి”

**– రచయిత్రి చెట్ల ఉమాదేవి 13వ వర్ధంతిలో వక్తలు**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంత కరువు నేపధ్య పరిశోధనకు రచయిత్రి చెట్ల ఉమాదేవి రచించిన “అనంత కరువు ఇనుప గజ్జల తల్లి ” పరిశోధన గ్రంథం పౌరసమాజానికి కరదీపికగా దోహదపడిందని వక్తలు కొనియాడారు. రచయిత్రి చెట్ల ఉమాదేవి 13వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్‌లో ఆమె చిత్రపటానికి రచయితలు, పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి,అరసం ప్రధాన కార్యదర్శి ఎ.ఎ నాగేంద్ర మాట్లాడుతూ అనంత కరువుకు ప్రతిబింబం “ఇనుప గజ్జల తల్లి పుస్తకం అన్నారు. 2000 నుండి 2004 సంవత్సరం వరకు వరుస కరువులు సంభవిస్తే, అంతకు ముందు 15 సంవత్సరాల ముందే “సహజమరణం పొందే వరకు అనంత వాసుల్ని బతకనివ్వండి” అనే నినాదంతో జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం తరపున ఒక కరపత్రం విడుదలయ్యిందన్నారు. కరువుకు నిలయమైన అనంతపురము జిల్లా పోరాట సంప్రదాయాలకు, రాజకీయ పరిణితికి, ప్రజాస్వామిక చైతన్యానికి నిలయంగా ఉండేదని, అలాంటి జిల్లా రైతుల ఆత్మహత్యలకు నిలయంగా మారిందన్నారు. 2003–04 సంవత్సరంలో ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు రచయిత్రి చెట్ల ఉమాదేవి “అనంత కరువు – ఇనుప గజ్జల తల్లి” గ్రంధాన్ని అంకితం చేసిందని కొనియాడారు. తెలుగు వెలుగు సాహిత్య,సామాజిక సేవా సంస్థ అధినేత టి.వి.రెడ్డి,జాషువా పీఠం ప్రధాన కార్యదర్శి నాగలింగమయ్య,పూజారి, ఈరన్న, అనంత సాహితీ ప్రస్థానం అధ్యక్షులు గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి మాట్లాడుతూ చెట్ల ఉమాదేవి సాహిత్య సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవులు రియాజుద్దీన్, విశ్వనాథ రెడ్డి, పరమేశ్వరరావు, భయపరెడ్డి, బాలయ్య ,సుబ్బరాయుడు, విజయభాస్కర్ రెడ్డి, మస్తానప్ప , విశాలాంధ్ర విజ్ఞాన మేనేజర్ చెట్ల ఈరన్న, ప్రవీణ్ కుమార్, విశాలాంధ్ర సిబ్బంది పాటిల్ హరీష్, ఎం.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సజావుగా సాగిన సాగునీటి సంఘం ఎన్నికలు

**– ఏకగ్రీవంగా అధ్యక్ష పదవికి ఎన్నికైన సుశీలమ్మ కిష్టప్ప – ఉపాధ్యాక్షులుగా శ్రీరామప్పా**

**– డిక్లరేషన్ ఫామ్ ను అందచేసిన వ్యవసాయ అధికారి కృష్ణ మీనన్**



**మడకశిర, మేజర్ న్యూస్ :** ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలా మేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంత వాతావరం లో జరిగాయి.అందులో భాగంగా మడకశిర నియోజక వర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ,నియోజక వర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ఆదేశాల మేరకు సాగునీటి సంఘం ఎన్నికలు అధ్యక్షులు, ఉపాధ్యక్షుల పదవులకు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం.స్థానిక మండల పరిధిలోని చందకచర్ల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు శనివారం సాగు నీటి సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో భాగంగా సాగునీటి సంఘం అధ్యక్షురాలుగా చందకచర్ల గ్రామానికి చెందిన సుశీలమ్మ కె.బి కిష్టప్ప మరియు ఉపాధ్యక్షులుగా మరువపల్లి గ్రామానికి చెందిన శ్రీరామప్ప అదేవిధంగా సభ్యులుగా ప్రకాష్, ఓబయ్య, గాజుల ఈశ్వరప్పలను ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు . అధ్యక్షురాలు సుశీలమ్మ, ఉపాధ్యక్షులు శ్రీరామప్ప , సభ్యులను స్థానిక తెదేపా నాయకులు శాలువాలు కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించి, నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ మీనన్ అధ్యక్షపదవికి ఎన్నికైన సుశీలమ్మ కిష్టప్ప కు డిక్లరేషన్ ఫామ్ ను అందచేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రాధమ్మా ఆంజనేయులు, వాటర్ సూపర్ వైజర్ కేబీ కిష్టప్ప గ్రామ కమిటీ అధ్యక్షులు నరసింహా రెడ్డి,, మాజీ సర్పంచ్ వెంకటేషులు, అంజినరెడ్డి డీలర్ అశోక్ ,యూనిట్ ఇంచార్జ్ వెంకటాద్రి, రామకిష్టప్ప, వెంకటేషులు, రమేష్, రంగస్వామి, నాగరాజు, పాండు జి గంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్ దివాకర్ , రామచంద్రప్ప, గోపి, గిరి, వెంకటరాజు, గురు, వెంకటేష్ నాయక్ మరియు తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘం ఎన్నికల ఏకగ్రీవంపై హర్షం

**-ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్..**
**-రైతులకు ఉపయోగపడే విధంగా మీ పనితరు ఉండాలని దిశా నిర్దేశం..**
**-రామగిరి సాగునీటి సంఘం అధ్యక్షులుగా పూజారి సావిత్రమ్మ, ఉపాధ్యక్షులుగా పేపర్ శ్రీనివాసులు..**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం లో 27 చెరువులు, ఐదు సాగునీటి వినియోగదారుల సంఘాలు మొత్తం 32 సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవం కావడంపై ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లకు వారు శుభాకాంక్షలు. శనివారం ఎన్నికలు జరిగిన నేపథ్యంలో వారు మాట్లాడుతూ తాజాగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లు తమకు వచ్చినవి పదవులుగా భావించవద్దని అవి బాధ్యతలు అన్నది మర్చిపోవద్దని వారు తెలియజేశారు ప్రతి చెరువుకు వర్షాధార నీటితో పాటు సాగునీటి కాలువల ద్వారా ఎంతవరకు నీళ్లు వస్తాయి అన్న విషయాలు తెలుసుకోవడంతో పాటు ఇంకా ఏమైనా చేయాలా అన్నది ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకొని మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులకు ఉపయోగపడే విధంగా మీ పనితీరు ఉండాలని నూతనంగా ఎంపికైన వారికి దిశా నిర్దేశం చేశారు. రామగిరి సాగు నీటి సంఘానికి ఎంపికైన అందరూ శనివారం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను, పరిటాల శ్రీరాము ను కలిసి శాలువాతో సత్కరించారు.రామగిరి మండల సాగునీటి సంఘం అధ్యక్షులుగా పూజారి సావిత్రమ్మ, ఉపాధ్యక్షులు పేపర్ శ్రీనివాసులు ఎంపికైనట్టు మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, కార్మిక ఉపాధ్యక్షుడు నాగేష్ నాయుడు, పూజారి అక్కులప్ప డీలర్ నర్సయ్య, వై సురేష్, గుంతపల్లి సురేష్ ,గంగిరెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల కోసం కష్టపడండి... డైరెక్టర్లతో మంత్రి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సాగునీటి సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వడ్డే నారాయణప్పను రాష్ట్ర బీసి సంక్షేమ చేనేత జౌళీ శాఖా మంత్రి సవితమ్మ తేదేపా కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగ ఆమె నూతన అధ్యక్షులకు, డైరెక్టర్లకు అభినందనలు తెలిపి, రైతుల సంక్షేమ కోసం పాటు పాడాలని పిలుపునిచ్చారు. సాగునీటీ సంఘం అధ్యక్షుడు వడ్డే నారాయణకు స్వీటు తినిపించారు. అధ్యక్షుడి కుమారుడు వడ్డే శ్రీనివాసులు మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు తెలిపి, స్వీటు తినిపించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సిద్దలింగప్ప, హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శీ నీరుగంటి చంద్రశేఖర్, చల్లాపల్లి రామకృష్ణ, సోమందేపల్లి పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి, చాకార్లపల్లి శ్రీరాములు, పందిపర్తి శ్రీనివాసరెడ్డి, మాజి ఎంపిటిసిలు కిష్టప్ప, ప్రభాకర్, పూరీ శంకర, నల్లగొండ్రాయనిపల్లి హరికృష్ణ, వడ్డే ఆనంద్, డివి నాగేంద్ర, మద్దిలేటి, చిరంజీవి పాల్గొన్నారు.

# నసనకోట నీటిపారుదల ఆయకట్టు సంఘంకు ఎన్నికలు



**రామగిరి మేజర్ న్యూస్** మండలంలోని నసనకోట లో శనివారం సోమ దుర్గం ట్యాంక్ నీటిపారుదల ఆయకట్టు సంఘం కు నసనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఇందులో ప్రాదేశిక సభ్యులుగా సాకేప్రసాద్ ,నాగరాజు, కట్టుబడి మారెప్ప, కవిత, మహేష్ ,గురురాజును ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. అలాగే నిట్టూరు గురురాజు అధ్యక్షులుగాను, కురుబ మహేష్ ఉపాధ్యక్షులు గా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు ,తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు ,నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు ,గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగన్న, ఫణీంద్ర ,ప్రభాకర ,శంకర, సుధాకర ,దుర్గప్ప, రామకృష్ణ ,రమణ ,తిప్పన్న ,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# గృహ ప్రవేశానికి హాజరైన మంత్రి సవితమ్మ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎస్ కొత్తపల్లి టీడీపీ కుటుంబ సభ్యులు ప్రభాకర్ నూతన గృహ ప్రవే శంకు హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మ మా ఆశీస్సులను తెలియజేశారు. ఆమె రాకతో డ్రమ్స్ వాయిద్యాలతో ప్రభాకర్ కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఇక్కడికి విచ్చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెసిపి శ్రీధర్, రంగా, చంద్ర, సూరి, ప్రభాకర్, ఆంజనేయులు, మధు, ప్రభాకర్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# సాగునీటి సంఘం అధ్యక్షుడు ఏకగ్రీవం

**-ఎన్నికైన సామర్లపల్లికి చెందిన హరినాథ్ రెడ్డి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో పాలసముద్రం నీటి సంఘాల ఎన్నికలలో భాగంగా కూటమి తరపున భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కూటమి సభ్యులతో కలిసి మాట్లాడి ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సామర్లపల్లికి చెందిన హరినాథ్ రెడ్డిని సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఎన్నికలకు సహకరించిన బీసీ సంక్షేమ మరియు జోలి శాఖ మంత్రి సవితమ్మకు పాలసముద్రం తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# రావికుంట చెరువు ఆయకట్టు ఎన్నికల్లో అధ్యక్షుడి ఎన్నిక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం గోరంట్ల మేజర్ పంచాయితీలోని రావి కుంట చెరువు ఆయకట్టు ఎన్నికలలో రాష్ట్ర బిసి సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి యస్ సవితమ్మ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా ఆకుల చలపతి, ఉపాధ్యక్షులుగా కురూమాల అలివేలమ్మ, డైరెక్టర్స్ గా కక్కల రమాదేవి, కుమ్మర రామకృష్ణ, సత్యనారాయణ, విజయేంద్ర ప్రసాద్ ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు దారులు మరియు మండల కన్వీనర్ సోమశేఖర్, బాలకృష్ణ చౌదరి, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, మైనారిటీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ, స్టోర్ డీలర్ షేక్ అజ్మతుల్లా, మాజీ సర్పంచ్ నరేష్, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, ఉత్తమ్ రెడ్డి, వాటర్ ప్లాంట్ నాగరాజు, నభీ, సుబ్బరాయుడు మాబు ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ధర్మవరం క్రీడాకారులు



**ధర్మవరం మేజర్ న్యూస్:** గుంత కల్లు రైల్వే క్రీడామైదానం లోశనివారం జరిగిన జూనియర్స్ కబడ్డీ పోటీలలో ధర్మవరం పట్టణానికి చెందిన నవ్య, ఉషలు ఎంపికైనట్టు కబడ్డీ కోచ్ పృథ్వీతెలిపారు.
ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22 నుంచి 25వతేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం లోజరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో కూడా రాణించి ధర్మవరంకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు.

# లేపాక్షి సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవం...

**-కూటమి పార్టీదే హవా**



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** శనివారం జరిగిన సాగు నిటి సంఘాల ఎన్నికలలో సాగునీటి సంఘాలలోని డైరెక్టర్లను ఎన్నుకొనగా డైరెక్టర్లు అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎన్నుకోవడం జరిగింది. మండలంలోని 14 సాగునీటి సంఘాలు ఎన్నికలలో 14 సాగనీటి సంఘాలకు కూటమి అభ్యర్థులు అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చోళ సముద్రం సాగునీటి సంఘానికి సంబంధించి బిజెపి అభ్యర్థులు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. సాగునీటి సంఘాల ఎన్నికలన్నీ కూడా టిడిపి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయి. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, నీటిపారుదల శాఖ డిఈ యోగేంద్ర పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండలంలోని 14 సాగు నీటి సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షు ఎన్నికలు టిడిపి పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యాయి. అందులో చోళసముద్రం సాగునీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు బిజెపికి ఒకటి దక్కగా మిగిలినవన్నీ టిడిపి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు.

# ప్రశాంతంగా ధర్మవరం చెరువు సాగునీటి సంఘం ఎన్నికలు

**-ఏకగ్రీవంగా ఎన్నికైన తెదేపా,జనసేన మద్దతుదారులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే అతి పెద్ద రెండవ చెరువుగా ప్రఖ్యాతిగాంచిన ధర్మవరం చెరువు సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికల నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలలో తెదేపా, జనసేన బలపరిచిన ఆరు మంది మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ధర్మవరం చెరువు సాగునీటి సంఘం అధ్యక్షునిగా రేనాటి శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షురాలిగా బి.లక్ష్మీదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా సభ్యులుగా నబిరసూల్,దేవత కృష్ణమూర్తి, గోరకాటి చిన్న మల్లేశ్వర్ రెడ్డి, జనసేన బలపరిచిన ఆకుల లింగమయ్యలు ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన పోలింగ్ సిబ్బందికి,పోలీసులకు సాగునీటి సంఘం సభ్యులుగా ఎన్నికైన వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కమతం కాటమయ్య, పరిశే సుధాకర్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తంగౌడ్, భీమనేని ప్రసాద్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మార్గశిర మాసంలో అప్పస్వామికి ప్రత్యేక పూజలు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మార్గశిర మాసం చివరి శనివారం మండలంలోని గంటాపురం గ్రామంలో వెలిసిన గురజాల అప్ప స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం గ్రామంలోని ఆలయంలో పూజారి గోపాలస్వామి అప్ప స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆకు పూజ, అభిషేకం, మహా మంగళహారతి గావించారు. దీప కాంతుల్లో అప్ప స్వామి భక్తులకు కనువిందు చేశారు. ఈ పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అగ్రహారం సాగునీటి సంఘం చైర్మెన్ ఏకగ్రీవం



తాడిమర్రి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో శనివారం నిర్వహించిన చెరువు సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవయ్యాయి ఎన్నికలలో 6 మంది ప్రాదేశిక సభ్యులతో కూడిన సాగు నీటి సంఘం ఏర్పాటు జరిగింది . అందులో చైర్మెన్ గా నీరుగంటి నారాయణమ్మ వైస్ చైర్మెన్ గా పిన్నదరి నాగయ్య ప్రాదేశిక సభ్యులుగా ఎరపరెడ్డి , తలరి ప్రశాంత్, శ్రీరాములు , అప్పస్వామి ఎన్నుకోబడ్డారు సాగు నీటి ఎన్నికలు అందరు ఉత్కంఠంగా సాగుతాయి అనుకున్న ఎలక్షన్లో ఈ ఆటంకము లేకుండా అందరూ కలిసికట్టుగా మాట్లాడుకుని టీడీపీ కైసం చేసుకుంది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగారావు ఎమ్మార్వో భాస్కర్ రెడ్డి ఎస్సై కృష్ణవేణి తాడిమర్రి మండలం తెలుగుదేశం కన్వీనర్ కుచి రాము, ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు తాడిమరి యువ నాయకులు ముంటి మడుగు హర్షవర్ధన్ , పక్కిరారెడ్డి , గణేష్ , లక్ష్మీనారాయణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చి తప్పిపోయిన వృద్ధ మహిళ



కదిరి, టౌన్ మేజర్ : పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి కర్ణాటక రాష్ట్రం చింతామణి వద్దనున్న గ్రామానికి చెందిన వెంకటమ్మ అనే వృద్ధురాలు శనివారం వచ్చి ఆలయం వద్ద తప్పిపోయినట్లు పట్టణ సిఐ నారాయణరెడ్డి తెలిపారు. తప్పిపోయిన వెంకటమ్మకు తెలుగు భాష కూడా వచ్చునని తెలిపారు. ఆచూకీ తెలిపిన వారు పట్టణ సీఐ సెల్ నెంబర్ 9440 79 68 51, వారి బంధువులు సెల్ నెంబర్ 990022 66 84కు సమాచారం ఇవ్వాలని సిఐ తెలిపారు.

## బైక్ రైడర్లకు సీఐ నిరంజన్ రెడ్డి కౌన్సిలింగ్



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి సూచనల మేరకు కదిరి రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి శనివారం కదిరి –హిందూపురం రోడ్డులో ద్విచక్ర వాహనాలకు సంబంధించి సైలెన్సర్లు తీసివేసి అతివేగంగా, శబ్దాలతో ప్రమాదకరంగా వాహనాలను రైడ్ చేస్తున్న ఐదు మంది యువకులను అదుపులోకి తీసుకొన్నారు. అదుపులోకి తీసుకున్న ఐదు మంది యువకులను పట్టణంలోని రూరల్ సీఐ కార్యాలయానికి వారి కుటుంబ సభ్యులను పిలిపించి వారి ఎదుట కౌన్సిలింగ్ ఇచ్చారు. మీ పిల్లల నడవడిక మీరు ప్రతిరోజు గమనించాలని, బైక్ లు నడుపుతున్న తీరును ప్రమాద సంఘటనలు వివరించారు. మరోసారి పట్టుబడితే కేశవులు నమోదు చేస్తామని సిఐ నిరంజన్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టపర్తి నియోజకవర్గంలో 15 సాగునీటి స్థానాలు టీడీపీకి ఏకగ్రీవం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా సంఘాల అధ్యక్షులు ఎంపికలో 15 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఏకగ్రీవమైన సభ్యులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి 15 న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభిందన సభ. నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో జరిగిన 15 సాగునీటి సంఘం ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు 15 స్థానాలు టీడీపీకి ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవమైన 15 మంది అధ్యక్షులతోపాటు ఉపాధ్యక్షులను డైరెక్టర్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు అభినందించి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సాగునీటి సంఘం ఎన్నికల్లో టీడీపీ తరపున గెలుపొందిన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ,డైరెక్టర్లు కు ఎమ్మెల్యే చేతుల మీదుగా పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10 గంటలకు అభినందన సభ ఏర్పాటు చేసినట్లు నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమానికి సాగునీటి సంఘం ఎన్నికల్లో ఎన్నుకోబడిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో పాటు డైరెక్టర్లు అందరూ హాజరుకావాలని కోరారు.

## పావగడకు బయలుదేరిన అయ్యప్ప పాదయాత్ర బృందం



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర పట్టణంలో గల స్వయంభునేశ్వర అయ్యప్ప సన్నిధానం నుండి దాదాపుగా 500 మంది అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములు. కర్ణాటక రాష్ట్రమైన పావగడ పట్టణంలో గల ప్రసిద్ధిగాంచిన శని మహాత్మ దేవాలయమునకు శనీశ్వరుని దర్శనం కోసం నియమ నిష్టలతో అయ్యప్ప పాదయాత్ర బృందం బయలుదేరి శని మహాత్మున్ని దర్శించుకోవడం జరిగినది.

# ప్రశాంతంగా సాగునీటి సంఘ ఎన్నికలు

### – అభ్యర్థులందరూ ఏకగ్రీవమే



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండల పరిధిలోని సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం గొరవనహల్లి ప్రాథమిక పాఠశాలలో అధికారులు ప్రశాంతంగా నిర్వహించారు గొరవనహల్లి చెరువు సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. సాగునీటి సంఘం అధ్యక్షులుగా నంజుండ గౌడ ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ ఎన్నికయ్యారు కాపు సెట్ల సంజీవరావు ఆధ్వర్యంలో వీరికి ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మండలంలో 9 సాగునీటి సంఘాలు ఉండగా వాటి పరిధిలో 78 ప్రాదేశిక సభ్యులు ఉన్నారు. శనివారం నిర్వహించిన ఎన్నికల్లో 9 సాగునీటి సంఘాలకు తొలుత డైరెక్టర్లను ఎంపిక చేసి అనంతరం అధ్యక్షులను ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. ఒకటి రెండు చోట్ల అధ్యక్ష స్థానానికి పోటీ నెలకొన్నప్పటికీ అధిష్టానం ఆదేశాలతో నాయకులు సూచనల మేరకు ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో **ఎస్ బీరేపల్లి** సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా నీలకంటారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఊరివాకిలి కిష్టప్ప, పరిగి సాగునీటి సంఘానికి శివ సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు ఎం అచ్చప్ప ఉపాధ్యక్షులు గాను, **కోడిగేనహళ్లి:**– పి రఘునాథ్ కే ఆనంద్, **ఊటుకూరు:**– డి ధన నరసింహారెడ్డి, జి శ్రీ రామప్ప **మోద:**– నీరు గంటి నరసింహప్ప , ఏ సురేష్ బాబు **పుట్టగుర్లపల్లి:**– డి అశ్వత్థ నారాయణ, టి వెంకటేశులు. **ఎర్రగుంట:**– ఎం ఆదినారాయణ, చిన్న నరసయ్య. **విట్టపల్లి:** సత్యనారాయణ రెడ్డి వి మల్లికార్జున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలను ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఎస్ఐ రంగడు సిబ్బందితో శాంతి భద్రతలను పర్యవేక్షించారు ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలుపొందిన అభ్యర్థులను అధికార పార్టీ నాయకులు అధికారులు అభినందించారు. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ వైసిపి పాల్గొనలేదు.

# సాగునీటి సంఘాల అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి. శనివారం మండలంలో 4చిన్నతరహా సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహించగా వీటికి తెలుగుదేశంపార్టీ మద్దతు దారులను ఎకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. జగరాజుపల్లి, బీడుపల్లి ఎనుములపల్లి, వెంగళమ్మ చెరువు గ్రామాలలో ఎన్నికలు జరిగాయి. ఎనుములపల్లిలో అధ్యక్షులుగా చీమిరాల సుధాకర్,ఉపాధ్యక్షులుగా యనమల గంగిరెడ్డిని ఎకగ్రీవంగా ఎన్నుకోగా సభ్యులు కడియాల వెంకటేసు, బాబిరెడ్డి తమ్మిశెట్టి రవీంద్రనాథ్ చాకలపోతన్న లను సభ్యులుగా ఎన్నుకున్నారు. వెంగళమ్మ చెరువుసంఘం అధ్యక్షులుగా ముత్తే వెంకటరాముడు, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సభ్యులుగా వెంకటరమణ, కుమ్మర నారాయణ, ఎంకే రామ్మోహన్, వెంకటేష్ లను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. బీడుపల్లి తాగునీటి సంఘం అధ్యక్షులుగా రామ్మోహన్, ఉపాధ్యక్షులుగా గంగాధర్ లను ఎన్నుకోగా ధనుంజయ,ఓబులేసు వెంకటాద్రి, రామక్కలను సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. జగరాజు పల్లి సాగునీటి సంఘం అధ్యక్షులుగా లక్ష్మి, ఉపాధ్యక్షులుగా స్వర్ణలత లను ఎన్నుకోగా సభ్యులుగా రవీంద్రారెడ్డి, రామచంద్ర, వసుంధరా లను ఎన్నుకున్నారు. దీంతో పుట్టపర్తి మండలంలో నాలుగు మైనర్ ఇరిగేషన్ చెరువులకు ఎన్నికలు జరగగా అధ్యక్ష ఉపాధ్యక్షులను అదేవిధంగా బీడుపల్లి నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆయకట్టు క్రింద భూములు కలిగిన సభ్యులతో సర్వసభ్య సమావేశం నిర్వహించి హాజరైన సభ్యులతో ఏకాభిప్రాయం తో సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డి రామ్మోహన్ ఉపాధ్యక్షులుగా ఓ గంగాద్రి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ప్రాదేశిక సభ్యులు ఈ ధనుంజయ కుమ్మర ఓబులేసు చాకలి వెంకటాద్రి చాకలి వెంకటాద్రి రామమోహన్ హరిజన రామక్క నువ్వు ఎన్నుకొన్నారు ఈ సందర్భంగా ఎన్నికల అధికారి వెంకట బ్రహ్మం వారికి పత్రాలను అందజేశారు. జగరాజుపల్లి సాగునీటి సంఘం అధ్యక్షులుగా బుడ్డప్ప గారి రవీంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులుగా టీ లక్ష్మి,, రామచంద్ర స్వర్ణలత వసుంధర,లను ఎన్నుకున్నారు ఎన్నికల అధికారిగా పుట్టపర్తి ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి వ్యవహరించారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

## దొడగట్ట సాగునీటి సంఘం అధ్యక్షులుగా బోయ రమాదేవి ఏకగ్రీవ ఎన్నిక



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : సాగునీటి ఎన్నికల్లో భాగంగా మండలంలోని దొడగట్ట, మల్లి కేతి, మడనహళ్లి, గొడసలపల్లి మండలంలో సాగు నీటి ఎన్నికలు నిర్వహించారు. దొడగట్ట సాగునీటి అధ్యక్షులుగా బోయ రమా దేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా బోయ సుంకన్న నిమతులయ్యారు. టీసీ మెంబర్లుగా బోయ సుధాకర్,ఆంజినేయ,ఎర్రమ్మ, చిన్న గంగప్ప, ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. అనంతరం నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన బోయ రమాదేవిని గ్రామస్తులు అభినందించారు. ఆమెకు ఎంపీడీవో దాస నాయక్ ధ్రువీకరణ పత్రం అందజేశారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ పరిపాలన అధికారి బలరాం రావు, మాజీ సర్పంచ్ టీడీపీ నాయకుడు రామాంజనేయులు, కృష్ణారెడ్డి, గంగన్న పాల్గొన్నారు.

## సజావుగా సాగునీటి సంఘాల ఎన్నిక



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధి లోని మూడు పంచాయతీలలో శనివారం సజావుగా సాగు నీటి సంఘాల ఎన్నికలు మండల అధికారులు తెలిపారు. ధనియానిచెరువు గ్రామంలో ధనియానిచెరువుకు నీటి వినియోగదారుల సంఘాలు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. 6 ప్రాదేశిక వర్గాలకు 6 మంది మాత్రమే నామినేషన్ వేశారు అందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అదే విధంగా అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవికి కూడా ఎటువంటి పోటీ లేకుండా ఎన్ని కయ్యారు. పొరెడ్డి గోవిందమ్మ అధ్యక్షులు రాలుగా, సామల ఈశ్వరమ్మ ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు అధికారి మాధవ రెడ్డి తెలిపారు. పెడబల్లి చెరువుకు అధ్యక్షుడిగా రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా జయ చంద్రారెడ్డి ని ఎన్నుకున్నారు. వంక మద్ది చెరువుకు. అధ్యక్షుడిగా లక్ష్మీనర్సు, ఉపాధ్యక్షులుగా నాగేంద్ర ను ఎన్నుకున్నారు.

## గూనిపల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా నాగిరెడ్డి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బుక్కపట్నం మండలం గూనిపల్లి గ్రామంలో సాగునీటి సంఘ ఎన్నికల పోలింగ్ సుజావుగా సాగాయి. ఇందులో చెరువు సంఘం అధ్యక్షుడిగా జె నాగిరెడ్డి, ఉపాధ్యక్షులుగా, యు గంగాధర్, ని ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా ఎన్నికల అధికారి ఎం.పీ.డీ.ఓ శ్రీనివాసులు, సునీత చేతుల మీదగా ఎన్నికల ధ్రువ పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జె. నాగిరెడ్డి మాట్లాడుతూ చెరువు కింద రైతులకి నీటి కాలువల సమస్య వచ్చిన వారి సమస్యలను తన సమస్యగా భావించి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలతో తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానన్నాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం వినియోగదారులు, సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా బాబయ్య గంధం ఉరుసు మహోత్సవం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** దక్షిణ భారత దేశంలో ప్రసిద్ధిగాంచిన పెనుకొండ బాబయ్య స్వామి గంధం ఉరుసు 752వ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పట్టు వస్త్రాలను సమర్పించారు. ముఖ్యులుగా పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు ఇక్కడ జరుగుతున్న ప్రాముఖ్యత గురించి బాబాయి స్వామి పవిత్రత కోరిన కోర్కెలు తీర్చే విశిష్టత తదితర వాటిపై పకీర్లు భక్తాదులకు ప్రజలకు వివరించారు. దుర్గా 21వ పీఠాధిపతి తాజ్ బావ ఆధ్వర్యంలో నిర్వహించడం అక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సౌకర్యాలను కల్పించడం ఆనవాయితీగా వస్తున్న గంధం, పురుసు కార్యక్రమాలను తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున హాజరవుతారని అక్కడికి విచ్చేసిన



భక్తాదులకు మంత్రి సవితమ్మ తమ పెట్రోల్ బంక్ ఆవరణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు దగ్గరుండి పర్యవేక్షణలో ఏర్పాటు చేయడం సంతోషదాయకమని ఈ సందర్భంగా భక్తాదులు ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి అన్నదానం ఏర్పాటు



చేయడం ఆమెకు ఆనవాయితీగా వస్తున్నదని రాబోయే ఉత్సవాలలో కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్, త్రివేంద్ర, సూర్యనారాయణ, బాబుల్ రెడ్డి, భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజీ కేసులకు లోక్ అదాలత్‌లో చక్కటి పరిష్కారం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ ద్వారా చక్కటి పరిష్కారం చూపుతుందని పుట్టపర్తి జూనియర్ జడ్జి కె రాకేష్ పిలుపునిచ్చారు. శనివారం జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన పుట్టపర్తి లో జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఐ పి సి (సిసి లు )45 మద్యం సిసి కేసులు 17 సివిల్ తగాదాలు 2 యి.పి 1 యెస్ టి సి కేసులు 49 బాంక్ పి ఎల్ సి కేసులు 15 కేసులతో కలుపుకొని కేసులు లోక్ అదాలత్ లో 129 కేసులు పరిష్కరించబడ్డాయి. సీజ్డ్ మనీ 37320 సివిల్ , క్రిమినల్ బాంక్ ప్రి లిటీగషన్ కింద 1654160 (పదహారు లక్షల ఏభై నాలుగు వేల రూపాయలు) విలువ గల వివిధ తగాదాలు కేసులు రాజీ మార్గం లో పరిష్కారం కాబడ్డాయి. సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ మాట్లాడుతూ రాజీ కాదగ్గ కేసులకుచక్కటి పరిష్కార వేదికగా లోక్ అదాలత్ ను అభివర్ణించారు. . కేవలం చిన్న పాటి తగాదాలు మనస్పర్థలు మూలంగా పట్టింపులకు పోయి కేసులు నమోదుచేసుకొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోకుండా కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడం ద్వారా కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు. తద్వార కక్షి దారుల మధ్య సత్సంబంధాలు



ఏర్పడి గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి దోహదం కలుగుతుందన్నారు. పెండింగ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరగడం తో కోర్టులకు పనిభారం అధికమవుతోందన్నారు. ఈ క్రమం లో లోక్ అదాలత్ ద్వారా రాజీకాదగ్గ కేసులకు పరిష్కారం చూపి అవార్డు కాపీ అందజేస్తున్నామన్నారు. ఇరు వర్గాలనులోక్ అదాలత్ లో విచారించి దోషాలను వారికి వివరించి భవిష్యత్తులో పునరావృత్తం కారాదని హెచ్చరికలు సైతం జారీ చేస్తుండడంతో వారి లో నేర స్వభావాన్ని తగ్గించేందుకు కూడా లోక్ అదాలత్ లు దోహదపడుతున్నాయని వివరించారు. లోక్ అదాలత్ లో సత్వర న్యాయం జరుగుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి రాకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి లోక్ అదాలత్ సభ్యులు రాజేంద్రప్రసాద్ రెడ్డి నాగేంద్ర. నిడిమామిడి శ్రీనివాసులు లెక్కల యదుభూషన్ ఇందిర పూజారి ప్రసాద్ చల్లా చంద్ర శేఖర్ భారతి రెడ్డి కుంచేపు శ్రీనివాసులు ఝాన్సి రాణి అరుణ్ కిరణ్ మౌనిక క్రిమినల్ క్లర్క్ మంజునాథ్ సివిల్ క్లర్క్ అశ్వర్థనారాయణ. ఏంఎల్ఏసి లక్ష్మానాయక్ కోర్టుకానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# అక్రమ లేఔట్లపై కఠిన చర్యలు తప్పవు

**- ప్రభుత్వ భూములను కాజేసిన వాళ్లను ఉపేక్షించం - మున్సిపాలిటీలో నాలుగు లేఔట్లకు మాత్రమే అప్రూవల్**

**- అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించండి - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణం లోని ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేరని అయ్యప్ప మాల దీక్షలో శబరిమలకు వెళ్లారని, వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్, స్టాంప్ రైటర్లు, పుర ప్రముఖులు, వ్యాపారస్తులతో నియోజకవర్గ పరిపాలన అధికారులు, సబ్ రిజిస్టర్, ఆర్డీవో సమక్షంలో సమావేశం ఏర్పాటు చేస్తామని,నియోజకవర్గ ప్రజలకు, వ్యాపారస్తులకు తెలియజేయడం జరిగింది. ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలు సంతోషంగా బ్రతకాలని ఆలోచనతో ఒక పద్ధతిగా మా విధి విధానాలు ఉంటాయ ని ఎమ్మెల్యే తెలిపారు. కేవలం కొంతమంది ముఠాగా ఏర్పడి ప్రజలను ఇబ్బంది పెట్టె పరిస్థితులను ఉపేక్షించమని హెచ్చరించారు. 22- ఏ కింద ఉన్న ప్రభుత్వ భూములను కాపాడుతామని



పేర్కొన్నారు. మున్సిపాలిటీలో కేవలం నాలుగు లేఅవుట్ లకు మాత్రమే అప్రూవల్ ఉన్నాయని తెలిపారు. అక్రమ లేఅవుట్ల మధ్యలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలు ఉంటే వాళ్ళు ఏదైనా ప్లాట్ నెంబర్ ఇచ్చిన కూడా దాన్ని మ్యాపింగ్ చేసి రిజిస్ట్రేషన్ మాత్రం ఆ ప్రభుత్వ భూమిలో ఏ విస్తీర్ణం మేరకు వారు మ్యాపింగ్ చేసి ప్లాట్ నెంబర్ ఇచ్చారో, వాటిని మేము అదు పులోకి తీసుకుంటా మని ఆ రిజిస్ట్రేషన్లు చెల్లవన్నారు. మిగతా వారి భూములు ఎక్కడైనా అక్రమ లేఔట్లు వేసిఉన్నా అందుకు కావాల్సినటువంటి విధి విధానాలు రూపొందించడం, దాన్ని రెగ్యులరైజ్ చేయడానికి , ఏ రకంగా రిజిస్ట్రేషన్ చేయాలని ఆలోచనకు వచ్చామన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించిన టువంటి పరిస్థితుల్ని మేం అడ్డుకోకపోతే సామాజిక బాధ్యత లేనట్టు ప్రజలకు సుపరిపాలన అందిం చే లేనటువంటి పరిస్థి తుల్లోకి నెట్టు వేయబడతామన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి పెరిగిపోయిందని, ప్రైవేటు వ్యక్తులు పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని, ఏ పార్టీ నాయకులైన చట్టానికి అతీథులు కారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు డబ్బులు అడిగితే మా దృష్టికి తీసుకురావాలని, అధికారులు బాధ్య తగా విధులు నిర్వ హించాలని ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రజల ఆశీస్సులతో ముందుకెళ్తున్నామని, మీరంతా అర్థం చేసుకొని అండగా ఉండాలని, మీరే మాకు ధైర్యమని ఎమ్మెల్యే తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు

## శ్రీకంఠపురం సాగునీటి సంఘం అధ్యక్షులుగా కురుబ వెంకటేశ్ ఏకగ్రీవం

హిందూపురం టౌన్, మెజర్ న్యూస్ : స్థానిక మండలంలో వివిధ చెరువులకు సాగునీటి సంఘాల కమిటీ ఎన్నికలు



శనివారం ప్రశాంతంగా జరిగాయి. శ్రీకంఠపురం చెరువు సాగునీటి సంఘాల ఎన్నికల సందర్భంగా సాగునీటి సంఘం అధ్యక్షులుగా కురుబ వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అదే విధంగా ఉపాధ్యక్షులు, డైరెక్టర్లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఎన్నిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సలహాధారులు సురేంద్ర, శ్రీనివాసరావు, పిఏ బాలాజీ, కౌన్సిలర్ రమేష్ కుమార్, మంగేష్, ప్రెస్ వెంకటేష్ అభినందనలు తెలిపారు.

## నష్టపోయిన రైతులను పరామర్శించిన వైఎస్ఆర్సిపి నాయకులు..

అమరాపురం మేజర్ న్యూస్:మండల పరిధిలో గల హేమావతి గ్రామపంచాయతీ గుణేహళ్లి,గ్రామానికి చెందిన నంజుండ, ఈరన్న, క్రిష్టప్ప అను రైతుల పొలాల్లో సాగు చేస్తున్న వక్క చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు 250 కి పైగా వక్క



చెట్లను నరికి వేసి సాగు చేస్తున్న రైతులకు తీవ్ర నష్టం కలిగించడం చాలా బాధాకరంగా ఉంది నష్టపోయిన రైతులకు సంబంధిత అధికారులు 10 లక్షల వరకు నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా వక్క చెట్లను నరికి వేసిన గుర్తుతెలియని వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వైయస్సార్సీపి ఇంచార్జ్ ఈరలక్కప్ప కోరారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈరలక్కప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి,శివకుమార్, ఎంపీపీ ఈరన్న, సర్పంచ్ వాగేష్,మందలపల్లి సర్పంచ్ అశ్వత్ లు పాల్గొని అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన టీడీపీ, జనసేన మద్దతుదారులు




**ధర్మవరం మేజర్ న్యూస్:** సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ధర్మవరం చెరువుతో పాటు మండలంలోని గొట్లూరు, చింతలపల్లి, పోతుకుంట, రావులచెరువు, రేగాటిపల్లి, సీసీకొత్తకోట, కుణుతూరు గ్రామచెరువులకు నిర్వహించిన ఎన్నికలలో 7టీడీపీ మద్దతుదారులు. 1జనసేన(రేగాటిపల్లి) మద్దతుదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్లు స్వీకరించారు. అయితే టీడీపీ మద్దతుదారులు మాత్రం నామనేషన్లు వేశారు. మధ్యాహ్నం 3గంటల తర్వాత ఇందులో ఒక్కొక్క చెరువుకు 6గురును టీసీ మెంబర్లను ఎన్నుకున్నారు. వీరిలో ఒకరిని ప్రెసిడెంట్ గా . మరోకరిని వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ధర్మవరం చెరువుకు ప్రెసిడెంట్ గా రేనాటిశ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ గా లక్ష్మీదేవి, గొట్లూరు చెరువు ప్రెసిడెంట్గా నీరుగంటి సంటెన్న, వైస్ ప్రెసిడెంట్ గా కురుమునారాయణ, రేగాటిపల్లి చెరువు ప్రెసిడెంట్ గా తిమ్మారెడ్డిగారి కొండారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా సాంబశివారెడ్డి, చింతలపల్లి చెరువు ప్రెసిడెం ట్ బట్టా పెద్దకాటమయ్య, వైస్ ప్రెసిడెంట్ గా నారాతిప్పానాయుడు, పోతుకుంట చెరువు ప్రెసిడెంట్ గా రాకెట్ల లక్ష్మన్న, వైస్ ప్రెసిడెంట్ గా గవ్వల నారాయణ, రావులచెరువు చెరువు ప్రెసిడెంట్ గా లక్ష్మీరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా ఎరికల సాకే రాజమ్మ. సీసీకొత్తకోట చెరువు ప్రెసిడెంట్ గా నారపరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా పెద్దిరెడ్డి, కట్టకిందపల్లి చెరువు ప్రెసిడెంట్ గా నరసింహారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా నారాయణమ్మలు ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య,టీడీపీ నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జ్ చింతలపల్లిమహేష్ చౌదరి,మాజీ ఎంపీపీ కుణుతూరు వేణుగోపాల్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిసేసుధాకర్, భీమినేని ప్రసాద్ నాయుడు, పురుషోత్తం గౌడ్, కేశగాల్ల శ్రీనివాసులు, గొట్లూరుశ్రీనివాసులు, మండల ప్రధానకార్యదర్శి విజయసారథి. ఏగినాటి రమణ, పాళ్యం వెంకటేష్ జంగం నరసింహులు, చిగిచెర్లరాఘవరెడ్డి,విజయౌచౌదరి, బట్టాఅశ్వర్థనాయుడు, నారాపురుషోత్తం, చెన్నారెడ్డి, తలారి వెంకటలక్ష్మి, జనసేన నాయకులు శ్యామ్ తదితరులు ఎన్నికైన వారిని పూలమాలలతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ కు , మండల నాయకులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమి నేతలకు కృతజ్ఞతలు తెలిపిన సాగునీటి డైరెక్టర్లు..



**అనంతపురం, విద్య మేజర్ న్యూస్** బుక్కరాయసముద్రం మండల పరిధిలోని సిద్దరాంపురం గ్రామం సాగునీటి ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు హనుమంతరెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఎన్నికలలో 6మంది నామినేషన్లు వేయగా దాదాపు 120 మంది ఓటర్లు ఉన్నారు. అయితే కె.పెద్ద శివయ్య, ఎస్.వెంకటేశులు, సాకే లక్ష్మయ్య, వి.చంద్రమౌళేశ్వరరెడ్డి, బి.నాగరాజు, కె.నారాయణ స్వామిలను డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని అధికారులు తెలియజేశారు. తమ ఎన్నికకు సహకరించినందుకు, అనంతపురం ఎన్నికైన డైరెక్టర్లు అందరూ మాజీ జడ్పిటిసి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ రామలింగారెడ్డిని అనంతపురం నగరంలోని తన వ్యక్తిగత కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరస నాయుడు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామలింగారెడ్డి మాట్లాడుతూ.. సిద్దరాంపురం గ్రామంలో జరిగిన సాగునీటి ఎన్నికలు ఎకగ్రీవం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సాగునీటి ఎన్నికల్లో చైర్మన్ గా కె.పెద్ద శివయ్య, వైస్ చైర్మన్ గా ఎస్.వెంకటేశులును ఎన్నుకున్నారు. టీడీపీ ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, నేతలతో కలిసి సిద్దరాంపురం గ్రామ అభివృద్ధికి పాటుపడుతామన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని పార్టీలను కలుపుకుని సిద్దరాంపురం చెరువు నీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీలో ఎలాంటి గొడవులు, అసమ్మతులు లేవని, అంతా తెలుగుదేశం పార్టీ కుంటుంబ సభ్యులేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పని చేశారు కాబట్టే ఈరోజు తమకు న్యాయం జరుగుతోందన్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రూ.4కోట్ల నిధులతో సిద్దరాంపురం గ్రామంలో సీసీ రోడ్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీటిని విడుదల చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులును కలుస్తామన్నారు. సిద్దరాంపురం చెరువు కింద ఉన్న ఆయకట్టు రైతులకు న్యాయం చేసే విధంగా సభ్యులు పని చేస్తారన్నారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ.. మా ఎన్నికకు సహకరించిన మాజీ జెడ్పీటీసీ రామలింగారెడ్డి, డైరెక్టర్‌లకు, రైతులకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తమవంతు సాయంగా సిద్దరాంపురం చెరువుకు నీటిని నింపి ఆయకట్టు రైతులకు తగిన న్యాయం చేస్తామని, అలాగే గ్రామ అభివృద్ధికి పాటుపడుతామన్నారు. ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సీఐను కలిసిన ఎమ్మార్పిఎస్ నాయకులు



**కూడేరు, మేజర్ న్యూస్** : కూడేరు మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ లో ఇటీవల కొత్త సీఐగా బాధ్యతలు చేపట్టిన రాజును ఎమ్మార్పిఎస్ నాయకులు లక్ష్మన్న, రాజు శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐ రాజుకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతలపై వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర, మారుతీ, ఆది నారాయణ, కిష్టప్ప, రామాంజనేయులు, గంగన్న, వెంకటేష్ మరియు విహెచ్పిఎస్ నాయకులు కలగళ్ల ముత్యాలు, పెన్నోబులేశు, సంగప్ప, రమణ, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ జిల్లా మహా సభలకు హాజరవుతా

**- సీపీఐ ఆహ్వానం మేరకు స్పందించిన ఎమ్మెల్యే కాలవ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** 2025 జనవరి 6 , 7 తేదీల్లో రాయదుర్గం పట్టణం లో జరిగే అనంతపురం జిల్లా మహాసభలకు హాజరవుతానని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సీపీఐ నాయకులకు భరోసా ఇచ్చారు. మహాసభలను. జయప్రదం చెయ్యాలని ముఖ్య అతిథులుగా రాయదుర్గంలోని తన నివాసంలో ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కు వారు శనివారం ఏఐవైఎఫ్ కర పత్రం అందజేసి ఆహ్వానించడంతో సానుకూలంగా స్పందించినట్లు సీపీఐ తాలూకా. ప్రధాన కార్యదర్శి నాగార్జున , ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్ష ,కార్యదర్శులు కుమార్ మరియు కొట్రేష్ తెలిపారు. వెనుకబడిన రాయదుర్గం ప్రాంతంలో జిల్లా మహాసభలు పెట్టడం సంతోషకరం అని , ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా మహాసభలను జయప్రదం చేయడానికి తాను కూడా హాజరవుతానని తెలపడం అభినందనీయమన్నారు.రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ని ఆహ్వానించడానికి వెళ్లిన వారిలో ఇంకా రాయదుర్గం పట్టణ ఏఐవైఎఫ్ నాయకులు పవన్ ,జునైద్ , అబూ , కిషోర్ , పవన్ కుమార్ ,అమన్ , వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పులమతి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడుగా ఇబ్రహీం ఏకగ్రీవం



**హిందూపురం మేజర్ న్యూస్:-** నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండలం పులమతి గ్రామం చెరువుకు సంబంధించి సాగునీటి వినియోగదారుల సంఘం ఎన్నికలలో అధ్యక్షుడిగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభ్యర్థిగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఇబ్రహీం ను, క్లస్టర్ ఇంచార్జ్ మారుతి ప్రసాద్, తెలుగుదేశం నాయకులు అశ్వర్థ నారాయణ , మాజీ సర్పంచ్ కొటిపన్న ,మాజీ వైస్ ఎంపీపీ బి.టి.నరసింహప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తరుపున పులమతి చెరువుకు వైస్ ప్రెసిడెంట్ గా కొత్తపల్లి చిన్న అంజినరెడ్డిని, ఈసీ డైరెక్టర్లుగా బి. టి. రామాంజనేయులు, సి. పెద్ద నరసింహప్ప, కె.సిద్ధప్ప, పి.రాజగోపాల్ ను ఏకగ్రీవం ఎంపిక చేయడం జరిగింది. అదేవిధంగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం నాయకులు అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే.రవీంద్ర కుమార్, ఎన్ .నాగభూషణం, ఎస్. నరసింహామూర్తి స్కూల్ కమిటీ చైర్మన్, టి. శ్రీనివాస్ రెడ్డి, బాబావలి ,కే. వెంకటరమణా ఎస్సీ సెల్, తలారి రామాంజి, శివానంద, ప్రదీప్, రంగప్ప, ఎన్బికే ఫయాజ్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వాల నమోదు కోసం కొనసాగుతున్న విరాళాలు

- -రూ.50వేల అందజేసిన టిడిపి డాక్టర్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ లక్ష్మీప్రసాద్
- -అర్బన్ టిడిపి కార్యాలయంలో రాష్ట్ర నాయకుడు గంగారామ్ కు నగదు అందజేత
- -లక్ష్మీప్రసాద్ ను అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- -సభ్యత నమోదును వేగంతం చేయాలని నాయకులకు సూచన



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదుకు విరాళాలు కొనసాగుతున్నాయి. తాజాగా టీడీపీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీప్రసాద్ 50వేల రూపాయలు అందజేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్ కు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ టీడీపీ నాయకులు మహబూబ్ భాషా, సంచారజాతుల జిల్లా అధ్యక్షుడు మేదరి వెంకటమారుతి ప్రసాద్, మేదర సంఘం నాయకులు మేదర వెంకటేశ్వర్లు, పోతుల రాజు, చెరుకూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. 50వేలు విరాళం అందజేసిన లక్ష్మీప్రసాద్ ను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. నియోజకవర్గంలో సభ్యత్వాల నమోదు మరింత వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే మనం అనుకున్న టార్గెట్ చేరుకునేందుకు దగ్గరగా ఉన్నామని.. ప్రతి ఒ?క్క నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకుని పని చేయాలన్నారు. సభ్యత్వాల నమోదులో కొందరు నాయకులు వెనుకబడ్డారని..వారికి ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. అన్ని డివిజన్లు, నాలుగు పంచాయతీల్లో సభ్యత్వాల నమోదు మరింత వేగంగా చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నాయకులు కార్యకర్తలకు సూచించారు.

### జాతీయ సమైక్యత పురస్కారం అందుకున్న

# సామాజిక సేవాకర్త ఉమర్ ఫారూక్‌ఖాన్

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** పెనుగొండ దర్గా జాతీయ సమైక్యతా2024 పురస్కారాన్ని అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు హిందూపురం పట్టణానికి చెందిన ఉమర్ ఫారూక్ ఖాన్ అందుకొన్నారు. దక్షిణ భారత దేశంలో సుప్రసిద్ధి గాంచిన పెనుకొండ హజరత్ బాబాఫక్రొద్దీన్ దర్గా 752వ ఉరుసు సందర్భంగా పెనుగొండ దర్గా సందల్ మహల్ సమీపంలో వంశపారంపర్య పీఠాధిపతి తాజ్ బాబా అధ్యక్షతన నేషనల్ ఇంటిగ్రేషన్ పురస్కారాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారి సమయంలో కుల మతాలకు అతీతంగా అంత్యక్రియలు అనాధ శవ అంత్యక్రియలు, 16000మందికి శస్త్ర చికిత్సలు, ప్రసవాలకు, తలసీమియా బాధితులకు దాతల ద్వారా రక్తదానం చేయించి సహకారం, 60సార్లు రక్త దానం చేసి మత సామరస్యం, పరమత సహనం, సోదర భావం వసుధైక కుటుంబ నిర్మాణంలో పాలు పంచుకొన్నందుకు ఈ పురస్కారాన్ని అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్‌కు పెనుకొండ దర్గా పీఠాధిపతి సజ్జాద్ ఏ నషీన్ తాజ్ బాబా , ప్రముఖ గజల్ గాయకుడు శ్రీనివాస్ , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ సలహా సలహాదారులు అహ్మద్ షరీఫ్, జస్జోత్ సింగ్, ఆధ్యాత్మిక గురువులు రవిశంకర్, చరిత్ర కారులు సయ్యద్ నసీర్ అహ్మద్, అనంత సాహిత్య అకాడమీ



అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గజల్ శ్రీనివాససులు హాజరయ్యి తన గజల్స్ ద్వారా మానవులంతా ఒక్కటే నని మన కులము, మతము, జాతి వేరైనా మనం కొలిచే దేవుడొక్కడే అని పిలుపునిచ్చారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పీఠాధిపతి తాజ్ బాబా మనందరికీ ఆదర్శమన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డాక్టర్ హేమలత, సోదరి బ్రహ్మకుమారి, తెలుగు, ఉర్దూ ముషాయిరా తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - ఎం.ఏ. షరీఫ్, రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ సలహాదారులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సలహాదారులు మహమ్మద్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. శనివారం ఉదయం అనంతపురం జిల్లా పరిషత్ లోని డి ఆర్ సి సమావేశ హాల్ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనారిటీ నాయకులు అల్ హజ్ ఎం.ఏ. షరీఫ్ ను రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సలహాదారునిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించిన తరుణంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ముస్లిం మైనారిటీ సంఘాలు ,మత పెద్దలు , ప్రభుత్వ ఖాజీలు, క్రిస్టియన్ మైనార్టీ సంఘాల ప్రతినిధులు తదితరుల ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎం ఏ షరీఫ్ మాట్లాడుతూ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ముస్లిం సమాజం టిడిపి కి మద్దతు పలకడం వల్లే గొప్ప మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటైనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకులు మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో అన్ని వర్గాలకు సమానంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ముస్లిం సమాజం అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకొని ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ముస్లింలకు ప్రాధాన్యత కల్పించే దిశగా రాష్ట్ర బడ్జెట్లో రూ.4,376 కోట్లు నిధుల కేటాయింపు చేయడం జరిగిందన్నారు. అంతేగాక మైనార్టీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, డీఎస్సీ కోచింగ్ తదితర కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అలాగే కేంద్రం తీసుకున్న వక్ఫ్ చట్టం సవరణ నిర్ణయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరైన నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన వినతులను ఆయన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు సాలార్ భాష ,గౌస్ మొహిద్దిన్, ఫిరోజ్, తాజ్ , బాబా ఫక్రుద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మొహమ్మద్ , క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులు స్వామిదాస్ , కార్పొరేటర్ బాబా, ముస్తఫా మౌలానా, మౌలానా ప్రభుత్వ ఖాజీహారున్, ఇస్మాయిల్, సైపుద్దీన్, వివిధ ముస్లిం మైనార్టీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ (మాల) కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మకు సన్మానం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ఎస్సీ (మాల) కార్పొరేషన్ డెరెక్టర్‌గా నియమితులైన కొంకరి కమలమ్మను శనివారం నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో సమతా సైనిక్ దళ్, పలు మాల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొంకరి కమలమ్మ అందించిన సేవలను గుర్తించి జెసి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డైరెక్టర్‌గా నియమితులు కావడం హర్షనీయమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు, దళితరత్న యం.ఓబిలేసు, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు, ఉరములు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు చియ్యేడు రాము, మాల ఉద్యోగులు జె.సి రామన్న, శివలింగమూర్తి, చంద్రచర్ల హరి, తరిమెల రాజు, మమురళీ, కార్తీక్, మహేష్,నందకుమార్, ముకుందా, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## గుర్తు తెలియని వ్యక్తి మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ప్రాంగణంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గత కొద్దికాలం క్రితం వైద్యం కోసం వచ్చిన అతను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే సందర్శకుల వసతి కేంద్రంలో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం అపస్మారక స్థితిలో పడి ఉన్న అతన్ని గమనించిన స్థానికులు వైద్యులకు సమాచారాన్ని అందించారు. దీంతో పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీల భద్రపరిచినట్లు వైద్యులు తెలిపారు. తగిన ఆధారాలతో వస్తే వారికి మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందన్నారు.



## చిన్నజలాలపురంలో వైసీపీ వాలంటీర్ జులుం...

### - 70 మందికి లేని అభ్యంతరం రాజశేఖర్ ఇంటికే ఎందుకు..

### - దుర్భాషలాడుతూ తమను తీవ్రంగా వేధిస్తున్నాడని వాపోతున్న బాధితులు...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన సింగనమల మండలంలో ఇప్పటికీ వైసిపి దురాగతాలు ఏమాత్రం ఆగడం లేదు. గతంలో వైసిపి వాలంటీర్‌గా పనిచేసిన వెంకటేష్ తన సోదరులు ఓబులేసు పుల్లప్పతో కలిసి దౌర్జన్యానికి తెగబడుతున్నాడని చిల్లజలాలపురం గ్రామానికి చెందిన బాధితులు వాపోతున్నారు. బాధితుడు రాజశేఖర్ దంపతులు మాట్లాడుతూ... చిల్ల జలాలపురం గ్రామంలో గ్రామ పిన పెద్దల సూచనల మేరకు దేవాలయానికి చెందిన భూమిలో 70 మంది గృహాలు నిర్మించుకుంటుంటే, ఎవరికి లేని అభ్యంతరం తమపై మాత్రమే ఉన్నట్లుగా వెంకటేష్, ఓబులేసు పుల్లప్పలు వ్యవహరిస్తున్నారని వాపోయారు. వారితోపాటు వారి ఇంటిలోని ఆడవాళ్లు వచ్చి తమను ఇష్టానుసారంగా దుర్భాషలాడుతూ మానసిక వేదనకు గురి చేస్తున్నారన్నారు. ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ.. గ్రామ పెద్దల సూచనల మేరకు తాము ఓ రేకుల షెడ్డు నిర్మించుకుంటుంటే తమపై దౌర్జన్యానికి దిగుతున్నారని, తాము ఎవరు భూమిని ఆక్రమించుకోలేదని అసలు ఆ భూమి ఎవరి పేరు పైన లేదని వారు చెప్పారు. వైసిపి ప్రభుత్వం లో ఉన్న సమయంలో కూడా వెంకటేష్ వారి సోదరులు తమను తీవ్రంగా వేధించారని, ఇప్పుడు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. వాళ్లు ఉన్న ఇంటికి దారి వదిలినా.. తాము అక్కడ ఉండకూడదన్న ఉద్దేశంతో ఏదో ఒక రూపంలో తమను వేధిస్తున్నారని తమకు న్యాయం చేయాలని బాధితుడి భార్య మహాలక్ష్మి కన్నీటి పర్యంతమైంది. గతంలో వైసిపి వాలెంటరిగా పనిచేసిన వెంకటేష్ దురాగతాలపై పలువురు గ్రామస్తులు కూడా అసహనం వ్యక్తం చేస్తుండడం గమనార్హం. ప్రశాంతమైన గ్రామంలో చిచ్చు రాజేయాలని చూస్తున్న మాజీ వాలంటీర్ అన్నదమ్ములపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు.

## ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వృద్ధురాలు మృతి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని ధనియాలు చెరువు పాతూరు గ్రామానికి చెందిన వృద్ధురాలు మచ్చ సాలమ్మ (85) మృతి చెందారు. శనివారం ఉదయం గ్రామానికి సమీపాన ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద వృద్ధురాలు మృతి చెంది ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. వృద్ధురాలు సాలమ్మ ఆత్మహత్య చేసుకున్నారా? లేక మరి ఏదైనా కారణాలతో మృతి చెందిందా ..అనే విషయం పోలీసుల దర్యాప్తులో వెలుగు చూడాల్సి ఉంది. ఏదేమైనా వృద్ధురాలు ట్రాన్స్ఫార్మర్ వద్ద మృతి చెందడం గ్రామస్తులను కలచివేసింది.

## నిరుపేదలందరికి ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలి

**అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ :** ఇళ్లు లేని నిరుపేదలందరకు నివేశ స్థలాలు, పక్కాగృహాలు మంజూరు చేయాలని సీపీఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో సీపీఐ రూరల్ మండల సహాయ కార్యదర్శి నరేష్ అధ్యక్షతన అనంతపురము రూరల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆయా ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగిందన్నారు. అది కూడా కేవలం ఒక సెంటు స్థలం ఇస్తే పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతారు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లిందన్నారు. ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సాయం రూ.1,80,000 పునాదులు కూడా పూర్తి చేయలేని స్థితిలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా వదిలేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టాలు నిరూపియోగంగా మారాయని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని పేదలకు వాటి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రేషన్ కార్డులు పెన్షన్లు అర్హులైన వాళ్ళు చాలామంది ఉన్నారు వాళ్ళని పరిశీలించి వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రూరల్ మండల కార్యదర్శి రమేష్,ఏఐవైఎఫ్ రాప్తాడు నియోజకవర్గం ధనుంజయ,నియోజకవర్గ నాయకుల దుర్గాప్రసాద్ ,శాఖా కార్యదర్శులు నల్లప్ప ,గోవిందు ,పాండు ,అజయ్, నరసింహులు, రాజు పాల్గొన్నారు.



# నిజాయితీకి మారుపేరు ఎంఏ.షరీఫ్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నిజాయితీ అంకితభావం నిబద్ధతగల మైనారిటీ నాయకుడు మహమ్మద్ అహ్మద్ షరీఫ్ అని అల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పేర్కొంది. శనివారం అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయంలోని డిఆర్ సి సమావేశం మందిరంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనారిటీ నాయకులు అల్ హజ్ ఎం.ఏ. షరీఫ్ ను రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సలహాదారునిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించిన తరుణంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ముస్లిం మైనారిటీ సంఘాలు మత పెద్దలు ప్రభుత్వ ఖాజీలు మదరస నిర్వాహక బృందం స్వచ్ఛంద సేవా సంస్థలు, క్రిస్టియన్ మైనార్టీ సంఘాల ప్రతినిధులు తదితరుల ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా ఆత్మీయ సన్మానం కార్యక్రమం జరిగింది. మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఫక్రుద్దీన్, షేక్ షా వలి , ఫారూఖ్ మహమ్మద్ , దౌల, జిలాన్, అన్వర్ అష్రఫ్ అలీ బాబా తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎం ఏ షరీఫ్ తన 42 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో కుల మతాలకు అతీతంగా తనవంతుగా ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు నమ్మిన బంటుగా ఉంటూ విశ్వాసాలను చూరగొన్నారని పలువురు షరీఫ్ ను ప్రశంసిస్తూ ఉద్ఘాటించారు. అనంతరం షరీఫ్ మాట్లాడుతూ అల్లా దయవల్ల చంద్రబాబు నాయుడు తనను అన్ని విధాల ప్రోత్సహించడం వల్లనే ప్రజలకు, సమాజానికి తనవంతుగా సేవలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్ర ముస్లింల సంక్షేమం అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎవరు కూడా ఎలాంటి అనుమానాలకు తావివ్వకూడదని తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ముస్లింలకు ప్రాధాన్యత కల్పించే దిశగా రాష్ట్ర బడ్జెట్లో రూ .4,376 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతేగాక మైనార్టీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, డీఎస్సీ కోచింగ్ తదితర కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సమయం నాటికి కోట్లాది రూపాయలు అప్పుగా ఉన్నదని గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అసంపూర్తిగా ఉన్నాయని వాటన్నింటినీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకులు నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని షరీఫ్ తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ముస్లింలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలుగుదేశం పార్టీలో నే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని ఎం.ఏ. షరీఫ్ స్పష్టం చేశారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతులను ఆయన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు సాలార్ భాష ,గౌస్ మొహిద్దిన్, ఫిరోజ్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ మెడికల్ సర్వీసెస్,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఏపీ మెడికల్ సర్వీసెస్,ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన చల్లపల్లి శ్రీనివాస్‌ను ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు శనివారం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గం కార్యాలయంలో జ్ఞాపికను అందచేసి సన్మానించారు.రాష్ట్ర డైరెక్టర్లు నాగార్జున , మధు, అనంతపురం పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుత్తా ఎర్రిస్వామి తదితరులు కలిసి చైర్మన్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ సమైక్యత అవార్డును అందుకున్న మహబూబ్ బాషా



బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ బాబయ్య ఉసురు ఉత్సవాలలో సర్వమత సమ్మేళనం భారతీయ సూపి సత్పురుషుల జాతీయ వేదిక బుక్కపట్నం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పనిచేయుచున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడైనటువంటి మహబూబ్ బాషా కు జాతీయ సమైక్యత అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల అధ్యక్షుడు ఎండి షరీఫ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుగొండ దర్గా పీఠాధిపతి తాజ్ బాబా, గజల్ శ్రీనివాస్, కవి జాబిల్లి చాంద్బాషా, అధ్యక్షులు రవికృష్ణ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి రథోత్సవ ఆహ్వానం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండ పై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో ఈనెల 25వతేది శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి రథోత్సవం సందర్భంగా శనివారం ఎస్ఐ మల్లికార్జునరెడ్డికి ఆహ్వానం పత్రిక అందజేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు తెలిపారు.ఈనెల 16 నుండి 24 వరకు స్వామివారి నవరాత్రి ఉత్సవాలు,25వ తేదీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి బ్రహ్మ రథోత్సవం కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి ముఖ్య అతిథిగా ఆహ్వానం పలుకుతూ ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామితో పాటు ముస్లిం సోదరుడు టైలర్ నిజాం ఆహ్వాన పత్రిక అందజేశారని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు ఈనెల 16 నుండి డిసెంబర్ 24 వరకు స్వామివారి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి దేవస్థానం ఆవరణలో చెత్త చెందారన్ని తొలగించి, పరిసరాల్లో శుభ్రం చేసి ఏర్పాట్లు పూర్తి చేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి శనివారం తెలిపారు.

## రైలు కిందపడి వృద్ధురాలు మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రైలు కిందపడి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. 70 నుంచి 75 ఏళ్ల వయసు మధ్యలో ఉన్న వృద్ధురాలు గార్లదిన్నె కల్లూరు రైల్వే స్టన్ల మధ్యలో రైలు ఢీకొని మృతి చెందినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందినట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గుర్తించిన వారు రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

# పట్టణంలో ప్రశాంతంగా సాగునీటి సంఘం ఎన్నికలు

- అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైన హనుమంత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా నరసప్ప.
- డిక్లరేషన్ ఫామ్ ను అందచేసిన మున్సిపల్ కమిషనర్ రంగస్వామి.



మడకశిర, మేజర్ న్యూస్ :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఉన్నటువంటి పెద్ద చెరువు కు సంబంధించినటువంటి సాగునీటి సంఘం ఎన్నికలు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అధికారులు నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులు గా హనుమంతే గౌడ్ మరియు ఉపాధ్యక్షులు గా జి నరసప్ప ను , సభ్యులుగా తిమ్మరాజు,అంజనప్ప, ముద్దప్ప,. సుభహాన్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఎన్నికల అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కౌన్సిలర్ ఉమా శంకర్ ',సత్య సాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, మాజీ వైస్ చైర్మన్ నాగరాజు. తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు,. కాంట్రాక్టర్ అక్కంపల్లి బాబు,' చిక్కన్న కాపు రామాంజనేయులు,. హనుమంత రెడ్డి, కరియన్న, నాగరాజు, నాయకులు .కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాడెనహల్లి నీటి సంఘం అధ్యక్షుడిగా దాసరి తిప్పేస్వామి

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : సాగునీటి ఎన్నికల నేపథ్యంలో శనివారం మండలంలోని మడేనహల్లి పంచాయితీలో ఎన్నికల నిర్వహించారు. నీటి సంఘం అధ్యక్షుడుగా దాసరి తిప్పే స్వామి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా వన్నూరు స్వామి ఎన్నికయ్యాడు. టిసి మెంబర్లుగా నరసన్న, చదమయ్య,హనుమన్న, ఓబయ్యా.సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి వెంకటేశు ( రాజు )ను నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నాగలిరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీర్ సుధాకర్ యాదవ్, పంచాయితీ కార్యదర్శి వెంకటరమణ, ఇతర అధికారులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సజావుగా సాగునీటి సంఘం ఎన్నికలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గంలో శనివారం జరిగిన 26 సాగునీటి సంఘాల ఎన్నికలు సజావుగా జరిగినట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 26 సంఘాలకు ఎన్నికలు నిర్వహించ తలపెట్టగా మొత్తం ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా దత్త జయంతి



పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని రామరాజుపల్లి గ్రామంలో శనివారం దత్త జయంతి ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో దత్తాత్రేయుని మూలవిరాట్కు అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు చేపట్టారు. వివిధ పుష్పాలతో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# ఏకగ్రీవంగా సాగునీటి సంఘం ఎన్నికలు

పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని సాగునీటి సంఘాల ఎన్నికల శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగానే టీడీపీ మద్దతుదారులను ఎన్నుకున్నారు. మండలంలోని పామిడి, ఎద్దులపల్లి పెద్దకాలువకు, అలాగే అనుంపల్లి, రామగిరి, పాళ్యం చెరువు ఆయకట్టు సంఘాలకు ఎన్నికలు జరిగాయి. పామిడి సాగునీటి సంఘం ప్రెసిడెంట్గా మీనుగ వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్గా కొవిలదిన్నె మారుతీవరప్రసాద్ రెడ్డి, ఎద్దులపల్లి సాగునీటి సంఘం ప్రెసిడెంట్గా మజ్జిగ నరసింహులు, వైస్ ప్రెసి డెంట్గా కేఆర్ గోవిందరాజులు, అనుంపల్లి చెరువు ప్రెసిడెంట్గా నీలప్పగారి లక్ష్మన్న, వైస్ ప్రెసిడెంట్గా కంచం సుంకయ్య, రామగిరి చెరువు ప్రెసిడెంట్గా వడ్డే సుదర్శన్ బాబు, వైస్ ప్రెసిడెంట్గా రమావత్ కేశవనాయక్, పాళ్యం చెరువు ప్రెసి డెంట్గా బాయినేని లక్ష్మన్న, వైస్ ప్రెసిడెంట్గా పూలవారి నారాయణస్వామిని ఎన్నుకున్నట్లు తహసీల్దార్ శ్రీధరమూర్తి పేర్కొన్నారు. ఏకగ్రీవంగా ప్రశాంతంగా ఎన్నికలు పూర్తవడంతో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగు తమ్ముళ్లు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా



సీఐ యుగంధర్ తగిన జాగ్రత్తలు చేపట్టారు. ఈ కా ర్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవకుమార్, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, నాయకులు బొమ్మా మోహన్ కృష్ణ, శ్రీనివాసులు, రంగనాయకులు, హుసేనీ పీరా, లక్ష్మన్న, రఘు, మారెన్న తదితరులు పాల్గొన్నారు.

# ముగిసన సాగునీటి సంఘం ఎన్నికలు





**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలో శింగనమల, సలకం చెరువు, కల్లుమడి, తరిమెల, గ్రామాలలో సాగునీటి సంఘం ఎన్నికలను అధికారులు పూర్తి చేశారు.సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు మండల అధికారులు తెలియజేశారు. శింగనమల శ్రీ రంగరాయల చెరువు ఆయకట్టు సాగునీటి సంఘం ఎన్నికల్లో ఆయకట్టు ఛైర్మేన్ గా గార్లదిన్నె బోయ సత్యనారాయణ,వైస్ ఛైర్మేన్ గా శివపురం పత్ర గొల్ల ఎర్రిస్వామి, సలకంచెరువు సాగునీటి సంఘం అధ్యక్షులుగా బాల సంజీవులు, ఉపాధ్యక్షులుగా చిన్న అశ్వర్థమయ్య, కల్లుమడి సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఓబుల రాజు, ఉపాధ్యాక్షులుగా దర్శి వేణుగోపాల్, తరిమెల గ్రామానికి చెందిన సాగునీటి సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా నిదనవాడ చెంద్రాయుడు యాదవ్ ,ఉపాధ్యక్షులుగా దండు లక్ష్మీనారాయణ లు ఎన్నికయ్యారు, శింగనమల సాగునీటి సంఘం డైరెక్టర్లుగా కురుబ చిన్న చౌడప్ప, మెండెం చిన్న ఎర్రిస్వామి, నరసింహులు, రామన్నలు ఎన్నికైనట్లు అధికారులు తెలలియజేశారు. ఎంపికైన వారికి అధికారులు వారికి అధికారిక పత్రాలను అందజేశారు.



# నీటి సంఘాల ఎన్నికల్లో టిడిపి హవా

## - 11 సంఘాలు ఏకగ్రీవంగా ఎన్నిక

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని 11 నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలలో అన్ని స్థానాల్లోనూ టిడిపి సానుభూతిపరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ఎన్నికల అధికారి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మలక వేముల చెరువు సంఘ అధ్యక్షులుగా సద్దుపల్లి మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చిన్న నాగమల్లు, బ్రహ్మ దేవర మురళి సంఘ అధ్యక్షులుగా రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా వెంకటనారాయణ, దొరిగల్లు చెరువు సంఘ అధ్యక్షులుగా ప్రమీలమ్మ, ఉపాధ్యక్షులుగా గంగిరెడ్డి, గుంజేపల్లి సంఘ అధ్యక్షులుగా కృష్ణ య్య, ఉపాధ్యక్షులుగా సూర్యనారాయణ, ముక్తాపురం సంఘ అధ్యక్షులుగా రెంటాల రాఘవేంద్ర, ఉపాధ్య క్షులుగా వెంకటేష్, దొరిగల్లు ఎల్ ఎస్ ఎం సి వన్ సంఘ అధ్య క్షులుగా శివయ్య, ఉపాధ్యక్షులుగా గో ప్రేనాయక్, దొరిగల్లు ఎల్ ఎస్ ఎం సి 2 అధ్యక్షులుగా లక్ష్మీనారాయణమ్మ, ఉపాధ్యక్షులుగా సాయి కృష్ణ, సంకేపల్లి ఎల్ ఎస్ ఎం సి 3 అధ్యక్షులుగా గొండి జయప్రకాష్ నాయుడు, ఉపాధ్యక్షులుగా నారాయణస్వామి, దొరికిల్లు ఆర్ఎస్ఎంసి ఒకటి అధ్యక్షులుగా శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా కృష్ణయ్య, మర్తాడు ఆర్ఎస్ఎంసి రెండు అధ్యక్షులుగా వెంకటరమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా నాగరాజు, కొడవాండ్లపల్లి ఆర్ఎస్ఎంసి 3 అధ్యక్షులుగా వెంకట రాములు, ఉపాధ్య క్షులుగా సూర్యనారాయణ ఎంపికైనట్లు ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల అధికారి ఈఓఆర్డి దివాకర్, తాసిల్దార్ నారాయణస్వామి, విస్తృతంగా ఎన్నికల కేంద్రాల్లో పర్యటించి తగు జాగ్రత్తలు తీసుకున్నారు. నేడు జరిగిన నీటి సంఘాల వినియోగదారుల అధ్యక్ష ఉపాధ్యక్ష స్థానాలలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఏకగ్రీవంగా ఎంపిక కావడం పట్ల క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, కోట్ల బాబి, నారాయణస్వామి తదితర తెలుగుదేశం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



# అన్న సమర్పణ మహాద్భాగ్యం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అన్న సమర్పణ మహాద్భాగ్యం అని నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ నిర్మల మురళి అన్నారు. ట్రస్ట్ సభ్యులు మహేశ్వరయ్య, వారి సతీమణి విజయలక్ష్మి, కుమార్తె హృతిశ్రీ పుట్టినరోజు సందర్భంగా వారి తాత విశ్రాంత ఉద్యోగి విరూపాక్షయ్య సహకారంతో అనంతపురం సర్వజన ఆస్పత్రి, గురు సదన్ ఆశ్రమం విద్యార్థులకు అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డాక్టర్ నిర్మల మురళి తెలిపారు. దాదాపు 200 మందికి పైగా పేదలకు విద్యార్థులకు భోజనం వడ్డించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సుబ్రమణ్యం ఓబుళపతి రవికుమార్ మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చర్యలు చేపట్టండి

## - జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఎట్టి పరిస్థితులలోను ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. బహిరంగంగా మద్యం సేవించడం నిషేధమన్నారు. చట్టరీత్యా నేరమన్నారు. ప్రజాజీవనానికి ఆటంకం కలిగించే తాగుబోతుల ను అదుపులోకి తీసుకుని వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ గారు ఆదేశించారు. రోడ్లు, నడకదారులు, పార్కులు, వ్యాపార దుకాణ సముదాయాలు, శివారు ప్రాంతాలు మరియు వల్నరబుల్ ఏరియాలలో ప్రత్యేక దాడులు నిర్వహించి పబ్లిక్ న్యూసెన్స్ కింద చర్యలు తీసుకోవాలన్నారు. గడచిన 24 గంటలలో... బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 85 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 10 కేసులు నమోదు చేశారు. గడచిన 24 గంటలలో హెల్మెట్/సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 530 కేసులు నమోదు చేశారు. రూ. 1,07,510/- లు ఫైన్స్ వేశారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 93 మందిని తనిఖీలు చేసి నలుగురిని పోలీసు స్టేషన్లకు తరలించారు.

# అగళిలో చెరువు ఎన్నికల్లో టిడిపి క్లీన్ స్వీప్













అగళి మేజర్ న్యూస్: అగళి మండలంలో చెరువు నీటిపారుదల ఆయకట్టు సంఘం ఎన్నికల్లో ఎవరు ఊహించని విధంగా ఫలితాలను తెలుగుదేశం పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. మండలంలో 7 చెరువుల సాగునీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికల్లో మొత్తం డైరెక్టర్లు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు. మ దూడి చెరువుకు అధ్యక్షులుగా ఎం. శ్రీధర్,ఉపాధ్యక్షులుగా బి. ఎం. రమేష్, రావుడీ చెరువుకు అధ్యక్షులుగా కేంచరాయప్ప, ఉపాధ్యక్షులుగా ఈరన్న, ఇనగలూరు చెరువుకు అధ్యక్షులుగా నరసింహప్ప, ఉపాధ్యక్షులుగా రామచంద్రప్ప, హళ్లికేర చెరువుకు అధ్యక్షులుగా రంగమ్మ, ఉపాధ్యక్షులుగా సంపత్ కుమార్, కోడి పల్లి చెరువుకు అధ్యక్షులుగా శారదమ్మ, ఉపాధ్యక్షులుగా గుండప్ప, అగలి చెరువుకు అధ్యక్షులుగా టీజీ.మల్లికార్జున, ఉపాధ్యక్షులుగా టి. ప్రమీల, ఇరిగేపల్లి చెరువుకు అధ్యక్షులుగా మంజునాథ్, ఉపాధ్యక్షులుగా తిమ్మరాయప్ప లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై వీరేష్ తన సిబ్బందితో గట్టి బందోబస్తును నిర్వహించారు.

# 8వ డిస్ట్రిబ్యూటర్ అధ్యక్షుడిగా చంద్రశేఖర్ నాయుడు ఎన్నిక

## - ఉపాధ్యక్షుడిగా మదిరేపల్లి రమణ ఎన్నిక

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ఎంపీడీవో యోగానంద రెడ్డి నిర్వహించారు. ఇందులో భాగంగా ఎనిమిదవ డిస్ట్రిబ్యూటర్ అధ్యక్షుడిగా చంద్రశేఖర్ నాయుడు, ఉపాధ్యక్షుడిగా మదిరేపల్లి రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డిస్ట్రిబ్యూటర్ కింద అందరూ రైతులకు అందుబాటులో ఉంటు చివరి ఆయికట్టు వరకు నీరు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాండు చౌదరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# టిప్పర్ యజమాని,డ్రైవర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

### - ఏపీ ఎమ్మార్పీఎస్ ఆర్. శ్రీనివాసులు జిల్లా అధ్యక్షులు

తాడిపత్రి మేజర్ న్యూస్: నంద్యాల జిల్లా బనగానపల్లెకు చెందిన టిప్పర్ ఏపీ 39యూటి 4675 యజమాని,డ్రైవర్ పై చర్యలు తీసుకొని ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని తాడిపత్రి సబ్ డివిజన్ డీఎస్పీ కి శనివారం ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు మాదిగ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల మేరకు తాడిపత్రి మండల పరిధిలోని కడప రోడ్ లో ఉన్న టాటా షోరూం యజమాని హాజీ భాష దగ్గరికి హరి అనే దళిత సోదరుడు శుక్రవారం వెళ్లి వస్తుండగా ఏపీ 39యూటి4675 టిప్పర్ వాహనం రోడ్డుకు అడ్డంగా నిలపాడు. టిప్పర్ వాహనాన్ని అడ్డం తీయమని హరి చెప్పినందుకు డ్రైవర్ నానా మాటలతో చొక్కా కాలర్ పట్టుకుని దుర్భాషలాడి దాడి కి దిగినట్లు తెలిపారు. నేను దళితున్ని అని తెలిపినా కూడా నాపై దాడికి దిగాడని హరి వాపోయాడు.అలాగే టిప్పర్ డ్రైవర్ యజమానికి శ్రీనివాస్ రెడ్డికి ఫోన్ చేసి హరి కి ఇవ్వగా ఆయన కూడా అనరాని మాటలతో దుర్భాషలాడినట్లు ఫిర్యాదు లో తెలిపారు. దాడీ కి గురైన



హరికి న్యాయం చేయాలని మద్దతుగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు డిఎస్పి కి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే హరి పై దాడికి దిగిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



## పోలీసుల వాహనాల తనిఖీలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఈరోజు విజిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీలు పోలీసులు చేపట్టారు. రోడ్డు భద్రతలో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే చోదకులకు జరిమానా విధించారు. అంతేకాకుండా...అక్రమ మద్యం, గంజాయి, తదితరాల నియంత్రణల కోసం క్షుణ్ణంగా చెకింగులు చేశారు. ప్రజల భద్రత, భరోసా కల్పిస్తూ విజిబుల్ పోలీసింగ్... నేరాలు జరగకుండా కట్టడి చేస్తూ నిఘా , పెట్రోలింగ్ లు ముమ్మరం చేశారు.

## ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలం లో సాగు నీటి సంఘాల గల సిజి ప్రాజెక్టు, కొక్కంటి చెరువు, మల్లిరెడ్డిపల్లి చెరుకు, చిన్న రామన్నగారిపల్లి చెరువు, తిమ్మనాయన చెరువులకు ఎన్నికలు శనివారం అధికారులు నిర్వహించారు. ఈ ఐదు సాగునీటి సంఘాల ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి బయప్ప, తహసీల్దార్ శోభా సువర్ణమ్మ, ఏవో శ్రీహరి నాయక్, ఆర్ ఐ నాగేశ్వరరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి ఎన్నికల్లో కూటమికి పట్టం

### - అధ్యక్షులుగా బిటి రమేష్

కనేకల్లు, మేజర్ న్యూస్ : సాగునీటి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంతే చల్లగా బిటి రమేష్ ఎన్నిక కావడంతో సంబరాలు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.ఓటమి భయంతోనే వైసిపి చివరి క్షణాన ఎన్నికల బహిష్కరణ అంటూ మూటకపు ప్రకటన చేసింది అన్నారు. శనివారం నిర్వహించిన సాగు నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాగునీటి సంఘం అధ్యక్షులుగా బిటి రమేష్ ఉపాధ్యక్షులుగా బాగన్న గారి తిప్పేస్వామి, సభ్యులుగా బూదుగమ్మ, గోపాల్, శివానంద, అంజి, శెట్టి బారికి ముక్కన ఈశ్వర రెడ్డి వీరితో పాటు మొత్తం 12మంది సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సందర్భంగా రాయదుర్గమ్మ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ సాగు నీటి సంఘం ఎన్నికలు కూటమి బలపరిచిన రైతులను ఏకౌగ్రీవంగా ఎన్నుకోవడం ఒక చారిత్రక విజయం అన్నారు. రైతాంగ సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి తీసుకుంటున్న అనేక విప్లమాత్మక చర్యలు రైతుల్లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పట్ల సానుకూల వాతావరణాన్ని ఏర్పడింది అన్నారు. రైతులందరూ ఏకపక్షముగా ఎన్డీఏ కూటమి సానుభూతిపరులైన అభ్యర్థులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఓటమి భయంతోనే వైసీపీ ఒక ప్రకటన చేసింది



సాగు నుండి సంఘం ఎన్నికలను బహిష్కరిస్తున్నామంటూ ప్రజలలో పూర్తిగా విశ్వాసము కోల్పోయిన పార్టీ రైతులలో ఉనికిని కోల్పోయిన పార్టీ వైసీపీ సానుభూతిపరులు పోటీ చేసి ఉంటే ఘోరంగా ఓడిపోయేవారు ఇది గ్రహించి పోటీ చేయకుండా వైసిపి నాయకత్వం చివరి నిమిషంలో బహిష్కరణ ప్రకటించింది అన్నారు. ఏకపక్షంగా ఎన్డీఏ కూటమికి పట్టము కట్టడం ఆయకట్టుకు రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందు, లాలెప్ప, మరియప్ప, చంద్ర, కవిటి మాబు, ఎస్కే మల్లికార్జున, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ఎస్ఐ

పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని జీ కొట్టాల గ్రామానికి చెందిన యువరైతు సుదర్శన్ కు చెందిన గడ్డి వామికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంలో అగ్నికి ఆహుతైన విషయం పాఠకులకు తెలిసిందే. మూగజీవాల పశుగ్రాసం కాలి బూడిదకావడంతో చలించిన ఎస్ఐ సుధాకర్ యాదవ్ ఆ రైతులకు ఐదు ట్రాక్టర్ల వరిగడ్డిని పంపించి మానవత్వం చాటుకున్నారు. ఐదు ట్రాక్టర్ల పశుగ్రాసం గ్రామంలోకి రాగానే రైతులు సైతం ఎస్ఐ దాతృత్వంను అభినందించారు.

## ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో జాతీయ ఎస్టి కమిషన్ ఆదేశాలను అమలు పరచాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగుల పదోన్నతులలో జాతీయ ఎస్టి కమిషన్ ఆదేశాలను అమలు పరచాలని హైదరాబాదు జూబ్లీహిల్స్ లో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎం. రేవంత్ రెడ్డి, మంత్రి రాజనర్సింహను ఆలిండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి. ఎం. రవిశంకర్ శనివారం విజ్ఞప్తి చేశారు. రవిశంకర్ మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ శాఖలోని ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్ల విషయంలో జాతీయ ఎస్టి కమిషన్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేసి ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో పెండింగ్లో ఉన్న కేసు కు సంబంధించి కూడా ప్రభుత్వం చొరవ తీసుకొని జర్నల్ సింగ్ -2 కేసులో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన జడ్జిమెంట్ ఆధారంగా జనరల్ కేటగిరి రిజర్వ్ కేటగిరి లెక్కలు వేసి ఓపెన్ క్యాటగిరి లో వచ్చిన ఎస్సీ ఎస్టి క్యాండిడేట్లను ఓపెన్ క్యాటగిరి లో లెక్కించి ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

## విద్యుత్ వైరు తగిలి మహిళ మృతి



కదిరి, మేజర్ న్యూస్: అమడగూరు మండల పరిధిలోని మలకవారిపల్లి గ్రామానికి చెందిన తిప్పమ్మ (60) మహిళ శనివారం విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందింది. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు.. మలకవారిపల్లి గ్రామ సమీపంలో విద్యుత్ హైటెన్షన్ వైర్లు క్రింద పడటంతో కట్టెల కోసం మృతురాలు తిప్పమ్మ వెళ్లి వైర్లను తాకడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇలా ఆకస్మికంగా విద్యుత్ వైర్లు తాకి మృతి చెందిన తిప్పమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గంగవరం గ్రామంలో సిసి రోడ్లకు భూమిపూజ

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగవరం గ్రామంలో రూ.27లక్షల నిధులతో సిసి రోడ్ కు శనివారం భూమి పూజ కార్యక్రమం టిడిపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, స్థానిక నాయకుడు వీరాంజనేయులు నాయకులతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రహదారులకు, నిర్మాణాలకు ప్రత్యేక దృష్టి సారించిందని అందులో భాగంగా గంగవరం గ్రామంలో పీర్ల చావడి నుండి బిక్కీ హనుమంతప్ప ఇంటి వరకు రూ.27లక్షలతో ఉపాధి హామీ నిధులతో మంజూరైన సిమెంట్ రోడ్ కు స్థానిక నాయకులతో కలిసి సిసి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మండలంలో ఏ గ్రామంలో సిసి రోడ్డు అవసరమన్నాయో, అక్కడ సిమెంట్ రోడ్ ఏర్పాటుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. అలాగే రోడ్ల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన ఆర్థిక మంత్రి కేశవ్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాషా, చిత్ర గుడి, అన్వర్, శీనా, షకీర్, జెట్టి తిమ్మప్ప, తిప్పయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సాగునీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులుగా

# దేవి శెట్టి సంజీవ రాయుడు ఏకగ్రీవ ఎన్నిక..

### ఫలించిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ కృషి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : బుక్కపట్నం, కొత్త చెరువు మండలం సాగునీటి వినియోగ దారుల సంఘం ఎన్నికలలో ఉపాధ్యక్ష పదవిని జనసేన పార్టీ మద్దతుదారులు కైవసం చేసుకు న్నారు. బుక్కపట్నం మండలం గ్రామం చెరువు కు సంబంధించి జనసేన పార్టీ తరపున సాగునీటి వినియోగదారుల సంఘం ఎన్నికలలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజ కవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యం లో జనసేన పార్టీ తరుపున చెరువుకు వైస్ ప్రెసిడెంట్ గా దేవిసెట్టీ సంజీవ రాయుడు ఏకగ్రీవమయ్యారు. అనంతరం సంబంధిత ఎన్నికల అధికారులు ఎన్నికైన వారికి డిక్లరేషన్ ఫామ్స్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి పత్తి చంద్రశేఖర్ అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరిం చారు. ఆయన వలన ఎన్నికైనందుకు వారు పత్తి చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపి తిరిగి సత్కరించారు. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి సాగునీటి వినియోగదారుల సేవలో శ్రేయస్సు సాధించాలని పత్తి చంద్రశేఖర్ ఆకాంక్షించారు.





## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

గుత్తి, మేజర్ న్యూస్ : రైతులకు అండగా ఉంటు రైతుల అభ్యున్నతికి సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించారని టిడిపి గుత్తి ఇంచార్జి గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. గుత్తి మండలంలో శనివారం నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికల టిడిపి ఏకీగ్రవం కావడంతో గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో సన్మాన సభ ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ నీటి పారుదల పరివేక్షణలో కీలకమైన సాగునీటి సంఘాలను వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేసింది. గత ఐదేళ్ల వైకాపా పరిపాలన జలవనరుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయకపోవడం సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో రైతులు అవస్థలు పడ్డారన్నారు. కాగా టిడిపి పాలన 2015లో సాగునీటి సంఘాలు ఎర్పాటు చేసి నీరు చేట్టు క్రింద నీటి వనురుల అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుతోనే సాద్యం అన్నారు. తొమ్మిది సంవత్సరాల తరువాత సాగు నీటి సంఘం ఎన్నికలను చేపట్టి జనవనురలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎన్నికైన అయా అద్యక్షులు, ఉపాద్యాక్షుల సభ్యులను శాలవాలు కప్పి పూలమాలలతో సన్మానించి అభినందినలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షులు యంకే చౌధరి, మండల కన్వీనర్ బర్థివలి, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, టిడిపి నాయకులు ప్రతాప్, గోవిందు, తిమ్మప్ప, గోవర్థన్ గౌడ్, మద్దిలేటి రామాంజితో పాటు తదితరులు పాల్గొన్నారు.